


సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper




సంకలనం : తెలుగుదేశం పార్టీ | 1 డిసెంబరు 2022 గురువారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 278




## గోదావరిజిల్లాల్లో...

# జనసంద్రం


4,5,6,7


## హత్యలు చేసేది నువ్వు... కేసులు మాపైనా?

వైసిపి గూండాలు చంపుతామని బెదిరిస్తే...


## మేం భయపడే రకం కాదు!

- రాష్ట్రానికి పట్టిన ఖర్మ జగన్ రెడ్డి!
- జగనోరా వైరస్‌కి టిడిపియే వ్యాక్సిన్
- కేసుల కోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు
- వైసిపి మోసాన్ని సీమ, ఉత్తరాంధ్ర ప్రజలు తెలుసుకోవాలి
- 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో నారా లోకేష్


5




# మహాపురుషుడి మైలురాళ్లు




## బాక్సాఫీస్ రికార్డ్

1963 సం॥ సినిమా టికెట్ ధర 25 పైసలు నుండి 1 రూపాయి ఉన్న రోజులోనే కోటిరూపాయలు పైగా వసూళ్ళు చేసిన సినిమా "లవకుశ"

1963లోనే కోటి రూపాయలు పైగా వసూళ్ళు సాధించి తెలుగు చలనచిత్ర పరిశ్రమ స్థాయిని పెంచిన అగ్రకథానాయకుడు ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న


అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## తల్లీ బిడ్డ ఎక్స్‌ప్రెస్

బాలింతలు, శిశువులను ఆస్పత్రి నుంచి ఇళ్లకు నేరుగా చేర్చేందుకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాహనాలు మొదటిసారి ప్రవేశపెట్టారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్


సమాజంలో రాక్షసిలా
హెచ్చిపోతున్న అక్రమాన్ని
అన్యాయాన్ని దౌర్జన్యాన్ని,
లంచగొండి విధానాన్ని
రూపుమాపే వరకు
సమాజంలో శాంతి లేదు,
క్రాంతి రాదు.
#100YearsOfNTR #NTRLivesOn


గిరిజనులకు ఇచ్చిన హామీలు
ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?
142
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
వైసీపీ మేనిఫెస్టో 2019
FAIL
వై.యస్.ఆర్ కా
మేనిఫెస్టో
ఎస్సీ & ఎస్టీ
ఎస్సీ, ఎస్టీ సంక్షేమం
ఎస్సీలకు మూడు కార్పొరేషన్‌లు ఏర్పాటు చేస్తాం. (మాదిగలకు, మాలలకు మరియు రెల్లి తదితర కులాలకు)
నేడు
పేరుకు మాత్రమే కార్పొరేషన్లు... 44 నెలల్లో కొత్తగా ఒక్కరికి కూడా లోను కానీ, సబ్సిడీ కానీ ఇవ్వలేదు.
పదవులన్నీ జగన్‌రెడ్డి వర్గానికి... కష్టాలు, నష్టాలు ఎస్సీలకు




- బాబాయిని వేసేసిన నువ్వొక ముఖ్యమంత్రివా?
- నీకు రాష్ట్రాన్ని పాలించే అర్హత ఉందా?
- పోలీసుల గొంతుపై కత్తిపెట్టి పాలన సాగిస్తున్నారు
- లండన్ బాబు... ఎవరితో పెట్టుకుంటున్నావో చూసుకో!
- ఇదేం ఖర్మ రాష్ట్రానికి ప్రారంభసభలో చంద్రబాబునాయుడు

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - ఏలూరు)

వివేకాను గొడ్డలిపోటుతో హతమార్చి గుండెపోటుగా చిత్రీకరించారని తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దెందులూరు నియోజకవర్గం విజయరాయిలో బుధవారం ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని అధినేత లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం అక్కడ బహిరంగసభలో చంద్రబాబునాయుడు మాట్లాడుతూ వివేకా కుమార్తె సునీత తనతండ్రిని చంపిన వారిని లోకానికి తెలియజేయాలని పట్టుదలతో పోరాడుతున్నారు. సునీత సుప్రీంకోర్టు వరకు పోరాడటంతో కేసును తెలంగాణాకు మార్చారు. కేసు నడుస్తున్న సమయంలోనే ముగ్గురు నిందితులు అనుమానాస్పద స్థితిలో చనిపోయారు,సిబిఐ కస్టడీలో ఉన్న ఇద్దరు తమకు ప్రాణభయంఉందని చెబుతున్నారు. పోలీసుల మెడపై కత్తిపెట్టి పనిచేయిస్తున్నారు జగన్‌రెడ్డి.ప్రలోభాలు పెట్టి చేయిస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ దొంగల్లారా మీరు ఇదే చేస్తారా? లండన్‌బాబు నువ్వు కూడా ఇలాగే చేస్తావా? హత్యలు చేసేది మీరు...కేసులు మాపై పెడతారా అంటూ తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. పశ్చిమగోదావరికి వందలసార్లు వచ్చా. జీవితంలో ఎప్పుడూ చూడని స్పందన చూస్తున్నానని అన్నారు. విజయరాయిలో అఖండ స్వాగతం పలికిన సోదరీసోదరీమణులకు అభినందనలు తెలిపారు. చంద్రన్నా మీ పోరాటానికి అండగా ఉంటామని పెద్దఎత్తున తమ్ముళ్లంతా కదిలారు.విజయరాయి హైస్కూలులో గేట్లువేసి పిల్లలు రాకుండా చేశారు.రోడ్లవెంట వచ్చి మరీ సంఘీభావం తెలిపారని ఆనందం వ్యక్తంచేశారు. చంద్రబాబు ఏమన్నారో ఆయన మాటల్లోనే...!

## లండన్ దాకా సాగనంపుతాం!

జగన్‌రెడ్డి నువ్వొక ముఖ్యమంత్రివా... నీకు రాష్ట్రాన్ని పాలించే అర్హతఉందా? సమాధానం చెప్పు, లేకపోతే రాజీనామా చేయ్...ఒక ముఖ్యమంత్రి బాబాయిని చంపి అబద్ధాలు ఆడుతున్నాడంటూ చంద్రబాబునాయుడు విరుచుకుపడ్డారు. ఇక్కడొక లండన్‌బాబు ఉన్నాడు. తాడేపల్లిలో ఒకసైకో, ఇక్కడొక సైకో టిడిపి కేడర్‌ను వేధించడమే పనిగా పెట్టుకున్నారు.ఏ పార్టీతో పెట్టుకుంటున్నాడో లండన్‌బాబు చూసుకోవాలి. మేం అధికారంలోకి వచ్చాక తిరిగి లండన్‌కు సాగనంపుతామని తీవ్రస్వరంతో హెచ్చరించారు.చింతమనేని ప్రభాకర్‌పై 29కేసులు.. అందులో 15అట్రాసిటీ కేసులు పెట్టారు. పోలీసుల మెడపై కత్తిపెట్టి తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. నేను అనుకుని ఉంటే వైసిపి వాళ్లు రోడ్లపై తిరగగలిగేవారా? జగన్‌కు పోలీసులు ఉంటే నాకు ప్రజలు ఉన్నారు. మీరు ఒక్క దెబ్బవెయ్యాలి అనుకుంటే...ప్రజలు మీబట్టలు విప్పేస్తారని హెచ్చరించారు. కొందరు పోలీసులు తప్పుడు మార్గం పట్టారు.. ఒత్తిళ్లకు తలొగ్గివారు తప్పులు చేస్తున్నారు. మాట వినని పోలీసులను బదిలీ చేస్తున్నారు. దీంతో మనసు చంపుకుని పోలీసులు పని చేస్తున్నారని తెలిపారు.

## నామాట వినలేదు... అందుకే రాష్ట్రానికి ఈ ఖర్మ!

గత ఎన్నికలకు ముందు ఉన్మాదులు గెలిస్తే అమరావతి ఉండదు, పోలవరాన్ని ముంచేస్తారని చెప్పాను. నా మాట వినలేదు... అందుకే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టామని తెలిపారు. వచ్చే ఎన్నికల గురించి నేను చెప్పేది నాకు ఆఖరి చాన్స్ అని కాదు... ఈ రాష్ట్రానికి ఇదే ఆఖరిచాన్స్ అవుతుందని చెప్పారు. వైసీపీ అరాచక పాలనకు త్వరలోనే చరమగీతం పాడాలని అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక సంపద సృష్టించి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారు. ధరల పెరుగుదలపై బాదుడే బాదుడు నిర్వహించాం.. ఇప్పుడు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం ప్రారంభించామని తెలిపారు.పట్టిసీమ ద్వారా 130టిఎంసిల నీరుకృష్ణా డెల్టాకు ఇచ్చామని,పోలవరం పనులు 72శాతం పూర్తిచేశామని గుర్తుచేశారు. కొత్తగా ఇరిగేషన్‌శాఖకు వచ్చిన మంత్రికి పోలవరం డయాఫ్రం వాల్ ఎక్కడ ఉంటుందో తెలియదని ఎద్దేవా చేశారు. రివర్స్ టెండర్ అనిపోలవరాన్ని గోదావరిలో ముంచేశారని, డబ్బుల కోసం కాంట్రాక్టర్లను మార్చారని చంద్రబాబు ఆరోపించారు. జగన్‌రెడ్డి వచ్చి మూడున్నరేళ్లు అయ్యింది. ఇప్పటికి ప్రాజెక్టు పరిస్థితి ఏంటో చెప్పలేని స్థితిలో ప్రభుత్వం ఉందని మండిపడ్డారు.

## విద్యాదీవెనకు కోతపెట్టారు!

టిడిపి హయాంలో 16లక్షల మంది ఇచ్చే విద్యా దీవెన పథకాన్ని 10 లక్షలకు కుదించి జగనన్న విద్యా దీవెన అని మదనపల్లిలో పెద్ద సభపెట్టాడు.. దానికి అందరినీ తరలించి హడావుడి చేస్తున్నాడని ఎద్దేవా చేశారు.తెలుగుదేశం మీటింగ్‌కు వెళితే పథకాలు ఆపేస్తామని ప్రజలను బెదిరిస్తున్నారని,టిడిపి సభకు వెళితే తనకు ఇచ్చిన ఇంటిస్థలం తీసేస్తా అని చెప్పి బెదిరించినా... ఓమహిళ నేను చంద్రన్న సభకు వస్తాను అని చెప్పి మరీ వచ్చింది. అదీ మహిళల్లో నెలకొన్న తెగువ అని ప్రశంసించారు. అందరిలో అలాంటి తెగింపు రావాలని ఆయన పిలుపునిచ్చారు. నాడు- నేడు అని రంగులు కొట్టాడు.. కానీ పిల్లలకు చదువులు చెప్పాలి అనే ఆలోచన లేదు.. ప్రమాణాలు పడిపోయాయి.

(మిగతా వివరాలు 5వ పేజీలో)

# హత్యలు చేసేది మీరు... కేసులు మాపైనా?



రాష్ట్రంలో 6 వేల స్కూళ్లు మూసేసారు.. అందుకే ఇదేం ఖర్మ రాష్ట్రానికి అంటున్నానని చంద్రబాబు స్పష్టం చేశారు. నాడు నేను ఐటీ రంగంలో వేసిన ఫౌండేషన్ తో రైతు బిడ్డలు ప్రపంచం అంతా విస్తరించారని, జగన్ వాలంటీర్ ఉద్యోగం ఇచ్చాడని ఎద్దేవా చేశారు. చదువుకున్న పిల్లలు మటన్ కొట్లో, ఫిష్ మార్కెట్ లో ఉద్యోగం చెయ్యడం ఖర్మ కాదా? అని నిలదీశారు.

## మెరుగైన సంక్షేమం అందిస్తా!

రాష్ట్రంలో ఇసుక దొరుకుతుందా.. ఇసుకంతా ఎటుపోతోంది, ఇక్కడ ఎమ్మెల్యే లండన్ బాబు ఏం చెప్పాడు..అందరికీ ఐటీ ఉద్యోగాలు ఇప్పిస్తానన్నాడు. కానీ ఆయన, ఆయన తండ్రి కలిసి ఇసుక దొంగ వ్యాపారం చేసుకుంటున్నారు.. తమ్మిలేరులో ఇసుక, పోలవరం కాలువ గట్లలో మట్టి దోచేస్తున్నారు.. అని చంద్రబాబు ఆరోపించారు. నేను వస్తే సంక్షేమ కార్యక్రమాలు ఆపేస్తానని తప్పుడు ప్రచారం చేస్తున్నారు... నేను సంక్షేమం ఆపను...సంపద సృష్టించి మెరుగైన సంక్షేమం ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు మంచి ఇళ్లు కట్టించి ఇస్తానని చెప్పాడు. 96 శాతం మ్యానిఫెస్టో హామీలు నెరవేర్చితే ప్రజలకు ఇన్ని కష్టాలు ఎందుకు? వరదాల మాటున పర్యటనలెందుకని ప్రశ్నించారు.

## అన్నింటికీ నవ్వేమిటి జగన్ రెడ్డీ?

జగన్ ఏంటో ఎవరికీ అర్థం కావడం లేదు.. ప్రతి దానికీ నవ్వుతాడు. కష్టంలో ఉన్న వారి దగ్గరా నవ్వుతాడు.. చనిపోయిన దగ్గరకు వెళ్లి నవ్వుతాడు. ఇదేమి సైకో తీరో నాకు అర్థం కావడం లేదని ఎద్దేవాచేశారు. ప్రభుత్వంపై పోరాడడానికి యువత, మహిళలు, రైతులు.. అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. అన్ని వర్గాలను జగన్ నాశనం చేశాడని, చివరికి సినిమా హీరోలను బెదిరించిన విలన్ జగన్ అని వ్యాఖ్యానించారు. ఇదేం ఖర్మ అనిపించే ఈ ప్రభుత్వం పోవాలి అంటే క్విట్ జగన్....సేవ్ ఆంధ్ర ప్రదేశ్ అని పోరాడాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

ఈ పర్యటనలో దెందులూరు, చింతలపూడి మాజీ ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, ఘంటా మురళి, ఏలూరు మాజీ ఎంపి మాగంటి బాబు, ఏలూరు పార్లమెంట్ టిడిపిఅధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, మాజీ మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు,దేవినేని ఉమామహేశ్వరరావు,పితాని సత్యనారాయణ,పీతల సుజాత,కెఎస్ జవహర్,పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, జిల్లా పరిషత్ ఛైర్మన్లు కొక్కిరిగడ్డ జయరాజ్, ముళ్ళపూడి బాపిరాజు, తణుకు మాజీ ఎమ్మెల్యే ఆరుమిల్లి రాధాకృష్ణ, పశ్చిమ గోదావరి జిల్లా టిడిపి అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి, ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణరాజు, ఎమ్మెల్సీలు బచ్చుల అర్జునుడు, అంగర రామ్మోహన్, గోపాలపురం టిడిపి ఇంఛార్జి మద్దిపాటి వెంకట్రాజు, మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, శాసన మండలి మాజీఛైర్మన్ ఎం.ఎ.షరీఫ్,నర్సాపురం టిడిపి ఇంఛార్జి పొత్తూరి రామరాజు, నూజివీడు నియోజక వర్గ టిడిపి యువనేత పర్వతనేని గంగాధర్, టిడిపి జోన్-2 మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి గూండాలు చంపుతామని బెదిరిస్తే...

# మేం భయపడే రకం కాదు!

- రాష్ట్రానికి పట్టిన ఖర్మ జగన్ రెడ్డి!
- జగనోరా వైరస్ కి టిడిపియే వ్యాక్సిన్
- కేసుల కోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు
- వైసిపి మోసాన్ని సీమ, ఉత్తరాంధ్ర ప్రజలు తెలుసుకోవాలి
- 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో నారా లోకేష్



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - మంగళగిరి)

ఒక ఎమ్మెల్యే సోదరుడు మమ్మల్ని చంపుతామని బెదిరిస్తున్నాడు, మేం బెదిరింపులకు భయపడే రకం కాదని వారు తెలుసుకుంటే మంచిదని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. తాడేపల్లి సీతానగరంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ప్రారంభించిన లోకేష్ ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వివేకా హత్యతో మాకు సంబంధం లేదని తిరుపతిలో ప్రమాణం చేశా, వైసిపినేతలు ప్రమాణం చేయకుండా పారిపోయారు. దీంతో హంతకులెవరో తేలిపోయిందన్నారు. కేసుల కోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టిన జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం రాష్ట్ర ప్రజల ఖర్మ అని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నాం, టీడీపీ అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. రాష్ట్రానికి పట్టిన జగనోరా వైరస్ వదిలించాలంటే టిడిపి వ్యాక్సిన్ వేయాల్సిందేనని చెప్పారు.లోకేష్ ఏమన్నారో ఆయన మాటల్లోనే..!

## విశాఖప్రజలు ఆలోచించాలి!

జగన్‌రెడ్డి విధ్వంస పాలన చూసి కొత్త పరిశ్రమలు రావట్లేదు, ఉన్నవి తరలిపోతున్నాయి. అసెంబ్లీలో అమరావతికి తమ విధానం అనుకూలమని చెప్పి మోసం చేసి మూడు ముక్కలాటకి తెరతీసిన జగన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకి సమాధానం చెప్పాలని లోకేష్ డిమాండ్ చేశారు. జగన్‌రెడ్డి పాలనలో అన్ని రంగాల్లో రాష్ట్రం వెనకబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ పెద్దల భూకబ్జాలు చూసిన తరువాతైనా విశాఖ ప్రజలు ఆలోచించాలని కోరారు.

అమరావతిలోనే హై కోర్టు వుంటుందని జగన్‌రెడ్డి న్యాయవాది సుప్రీం కోర్టుకి తెలిపారని, న్యాయ రాజధాని పేరుతో కర్నూలు ప్రజలను కూడా మోసగించిన జగన్ నిజస్వరూపం బట్టబయలైందన్నారు. సీతానగరం ప్రాంతంలో ఇళ్లపట్టాల సమస్యని తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఏఊరు వెళ్లినా, ఏ వీధిలో పర్యటించినా.. ప్రజలు ఇదేం పాలన, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అని బాధపడుతున్నా రని..ఇంతటి ప్రజావ్యతిరేకత మూటగట్టుకున్న వైసీపీ సర్కారు త్వరలోనే దిగిపోక తప్పదని లోకేష్ పేర్కొన్నారు.

# సామాజిక న్యాయమంటే... సొంతవారికి పదవులు కట్టబెట్టడమా?



◆ బలహీనవర్గాలకు జగన్ రెడ్డి ద్రోహం ◆ బిసి, ఎస్సీలకు సంక్షేమపథకాలను పునరుద్ధరిస్తాం

◆ చింతలపూడి సభలో చంద్రబాబునాయుడు ◆ ధర్మాజీగూడెంలో విద్యార్థులతో ముఖాముఖి

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - ఏలూరు)

తప్పుడు మాటలతో సామాజిక న్యాయం గురించి నాపై ఆరోపించినవారు ముక్కు నేలకు రాయాలని తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు దుయ్యబట్టారు. ఏలూరు జిల్లా చింతలపూడిలో బుధ వారం రాత్రి ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ సామాజిక న్యాయానికి మారుపేరుగా పనిచేస్తే నాపై కుల ముద్ర వేశారు.ఇప్పుడు అందరినీ తన సామాజిక వర్గం..సొంత జిల్లావారినే నియమించుకున్నారు. మం త్రులు, సీఎస్, డీజీపీ, సలహాదారువంటి నామినేటెడ్ పోస్టుల్లో నియమించారని ధ్వజమెత్తారు. వెనుకబడిన వర్గాలే తెలుగుదేశంపార్టీ వెన్నెముక,వడ్డీతోసహా వారు కోల్పోయిన నిధులు ఖర్చు చేసి అండగా నిలుస్తామని అన్నారు. ఎస్సీలకు రద్దుచేసిన 28 సంక్షేమ పథకాలు పునరుద్ధరిస్తామని చెప్పారు. బడుగు, బలహీనవర్గాల కు ద్రోహం చేసిన పార్టీ వైసీపీ అని మండిపడ్డారు. రాష్ట్రంలో ఏవనరు కనిపించినా వైసిపి దొంగలు దోపి డీకి సిద్ధమవుతున్నారు,దోచుకోవడానికి విశాఖభూము లు వైసీపీ నేతలకు తేలిగ్గా కనిపించాయని అన్నారు. జగన్ వంటి రాక్షసుడితో పోరాడాలనే అలిపిరి ఘటన లో శ్రీవారు నాకు ప్రాణభిక్ష పెట్టారు, రాబోయేది టీడీపీ ప్రభుత్వం.. తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలి పెట్టబోనని స్పష్టంచేశారు.

## నా మాదిరిగా ప్రజల్లోకి రా చూద్దాం!

ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వ డబ్బులతో మీటింగ్ లు పెట్టి బలవంతంగా జనాన్ని తరలించడం కాదు... నామాదిరిగా ప్రజల్లోకి వచ్చి మీటింగ్‌లుపెట్టు.. అప్పు డు నీపరిస్థితి ఏంటోచూద్దామని చంద్రబాబునాయుడు సవాల్‌చేశారు. పరదాలు కట్టుకుని తిరగడం.. ప్రజల పై కేసులు పెట్టడమేనా నీపని...కావాలని తప్పుడు కేసులు పెడితే ఎలా స్పందించాలో అలా స్పందిస్తాం.. టీడీపీ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చా రు.రాబోయే ఎన్నికల్లో వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించా లి,దమ్ము,ధైర్యంతో రాష్ట్రాన్ని కాపాడుకోవాలని అన్నా రు. సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా చేశారు, ఇదేం ఖర్మ మా పంచాయతీలకంటూ వైసీపీ సర్పంచ్‌లే అం టున్నారు, మళ్లీ నేనొస్తా..సర్పంచ్‌లకు నిధులు, అధి కారాలిస్తానని తెలిపారు.ప్రజలు చైతన్యవంతులై మోస గాళ్లకు సమాధానం చెప్పాలని చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు.

## విద్యార్థులతో ముఖాముఖి

ధర్మాజీగూడెంలో చంద్రబాబునాయుడు విద్యార్థు లతో ముఖాముఖి సమావేశమయ్యారు. ప్రజలను మోసంచేసి జగన్ అధికారంలోకి వచ్చారని, మీతో పాటు తర్వాత వారి భవిష్యత్తు కోసం ఆలోచించాల న్నారు. అభివృద్ధి చేయాల్సిన పాలకుడు విధ్వంసం చేస్తున్నాడు, భవిష్యత్తు తరాల పరిస్థితిపై విద్యార్థులు ఆలోచన చేయాలని అన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకుం టారో, బలిపశువులవుతారో మీ చేతుల్లోనే ఉందన్నా రు. రాష్ట్రాన్ని కాపాడుకుంటాం కానీ బలిపశువులు కాబో మని విద్యార్థుల నినాదాలు చేశారు. పారిశ్రామి కాభివృద్ధి, సాగులో ఏది ముఖ్యమని ప్రశ్నించిన మరో విద్యార్థికి చంద్రబాబునాయుడు సమాధానమిస్తూ నా లెడ్జ్ ఎకానమీ అన్నింటి కంటే ముఖ్యమనదని తెలి పారు. వ్యవసాయం లేనిదే ఆహారం ఉండదన్న చంద్ర బాబు... పరిశ్రమలు లేకుంటే ఏ వస్తువులూ ఉండవ ని అన్నారు. బోధనా రుసుము అందక ఇబ్బంది పడు తున్నామన్న మరో విద్యార్థిని మాటలపై చంద్రబాబు నాయుడు స్పందిస్తూ విద్యార్థుల చదువులకు దోహదపడే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## తప్పుచేసిన వారిని చిత్తగొట్టండి

జగన్ మాయలపై ప్రజలు కర్రలు తీసుకుని రడీగా ఉండాలి. తప్పులు చెప్పే వారిని చితక్కొట్టాలి. నేను అన్నా క్యాంటీన్ పెట్టాను...పేదలకు కడుపునిం డా భోజనం పెట్టే క్యాంటీన్ ను ఈ ముఖ్యమంత్రి తీసేశాడు. పది మందికి తిండిపెట్టే అన్నా క్యాంటీన్ పైనా మీ కోపం..? అన్నా క్యాంటీన్ ను మళ్లీ తిరిగి ప్రారంభిద్దాం. కుర్చీలు బెంచీలు లేని కార్పోరేషన్లు ఎందుకు....ఒక్కరికి అయినా కార్పొరేషన్ ల నుంచి సాయం చేశారా.? వెనుకబడిన వర్గాలు ఆలోచిం చాలి.... ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి?

## తాటాకు చప్పుళ్లకు భయపడతామా?

సాక్షి గుమస్తా చెప్పాడని...అనంతపురం జిల్లాలో ఎమ్మెల్యే తమ్ముడు నన్నుచంపేస్తా అని చెబుతున్నాడు. అనుకుని ఉంటే నన్ను, లోకేష్‌ను చంపేసే వాళ్లమని వైసిపి ఆకురౌడీలు అంటున్నారు. తాటాకు చప్పుళ్లకు భయపడం. బాబాయిని చంపిన వాడిని పట్టుకోలేని ఈ ముఖ్యమంత్రిని ఏమనాలి? వచ్చేది తెలుగు దేశం ప్రభుత్వం... ఎవరు తప్పుచేసినా వారి తాటతీస్తా. పోలీసులు మంచి వాళ్లే... కానీ కొందరు మాత్రం నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నారు. అన్నింటికీ అంతకంతా తిరిగిచెల్లిస్తాం. సుదీర్ఘకాలం నేను ముఖ్య మంత్రిగా ఉన్నాను..మళ్లీగెలిస్తే ముఖ్యమంత్రి అవుతా ను. కానీ నా పోరాటం రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం.

## ప్రజలు భయపడితే రాష్ట్రం మిగలదు!

జగన్ రెడ్డి ప్రభుత్వ అరాచకాలపై ప్రశ్నించేంధుకు ప్రజలు భయపడితే బానిసలుగా మిగిలిపోతారు. తిర గబడకపోతే రాష్ట్ర భవిష్యత్ మిగలదు. వైసిపి ఎమ్మె ల్యేలు దోపిడీ దారులుగా తయారు అయ్యారు. ఇసుక మట్టి భూ కబ్జాలకు పాల్పడుతున్నారు. వైసిపి నేతలు పోలీసులు,వాలంటీర్లు లేకుండా బయటకు పోతున్నా రా.? సిఎం పరదాలు కట్టుకుని పర్యటనలు చేస్తున్నా డు. ఆడవాళ్ల చున్నీలు నల్లగా ఉన్నాయని సిఎం మీ టింగ్‌లో వాటినితీయించాడు.ఆడవాళ్ల చున్నీలు కూడా చూసి జగన్ భయపడుతున్నాడు. జగన్‌కు ధైర్యం ఉం టే నాలా ప్రజల్లో మీటింగ్ పెట్టే ధైర్యంఉందా? పరదాలు కట్టుకుని తిరిగే సిఎం అందరిపై కేసులు పెడుతున్నాడు.ఇప్పటంవారిపై కేసులు,పవన్ కళ్యాన్ పైకూడా కేసులుపెట్టారు.ఈరాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు. ఇక భయటకు రండి. ధైర్యంగాఫైట్ చెయ్యండి.


## వైసిపిని చిత్తుచిత్తుగా ఓడించాలి

వైసిపిని చిత్తుచిత్తుగా ఓడిస్తామని ప్రజలు ప్రతిజ్ఞ చెయ్యాలి. ప్రభుత్వంపై పోరాడటానికి టీడీపీకి ప్రజలు మద్దతుగా తరలిరావాలి. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నట్లు...నేడు రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి ప్రజ లు కదలి రావాలి. సుప్రీం కోర్టులో రాజధాని గురించి ఏం చెప్పారు? రాజధానిమార్చడం లేదు అని కోర్టుకు చెప్పారు. మూడు రాజధానులు అని ఎందుకు చెప్ప లేదు? మీ ఊళ్లో రోడ్డు వెయ్యలేని సిఎం... రాష్ట్రానికి మూడు రాజధానులు కడతాను అంటున్నాడు. ప్రతి ఒక్కరు ఇక సైకిల్ ఎక్కాల్సిన అవసరం ఉంది. మీ ఆరోగ్యానికి, ఆదాయానికి సైకిల్ మంచిది.



# పశ్చిమగోదావరిలో ఉప్పొంగిన జనసంద్రం

## చంద్రన్న సభలకు వెల్లువలా తరలివచ్చిన జనం... వైసిపి గుండెల్లో రైళ్లు!



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - ఏలూరు)

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా తొలిరోజు పర్యటనకు జనం వెల్లువెత్తారు. మూడురోజుల పర్యటనలో భాగంగా చంద్రన్న తొలిరోజైన బుధవారం దెందులూరు, చింతలపూడి నియోజకవర్గాల్లో నిర్వహించిన రోడ్ షోలకు ప్రజలనుంచి అనూహ్య స్పందన లభించింది. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని దెందులూరు నియోజకవర్గం విజయరాయిలో చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. తొలుత గన్నవరం విమానాశ్రయం నుంచి రోడ్డుమార్గం ద్వారా ఏలూరు సమీపంలోని కలపర్రు టోల్ గేట్ వద్దకు అధినేత చేరుకోగానే దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నేతృత్వంలో పెద్దసంఖ్యలో అభిమానులు చంద్రబాబునాయుడుకు ఘనస్వాగతం పలికారు. భారీ గజమాలలతో సత్కరిస్తూ దారిపొడవునా పూలతివాచీ పరిచారు. జై చంద్రన్న, జై తెలుగుదేశం నినాదాలతో కార్యకర్తలు హోరెత్తించారు. ఏలూరు శివార్ల నుంచి బైపాస్ మీదుగా దెందులూరు నియోజకవర్గం విజయరాయివరకు సుమారు 80కిలోమీటర్ల మేర చంద్రబాబునాయుడు ప్రయాణిస్తున్నంత సేపు అడుగడుగునా జనం నీరాజనాలు పలికారు. మహిళలు హారతులు పట్టారు. జయహో చంద్రన్న నినాదాలతో పరిసరాలు దద్దరిల్లాయి. అడుగడుగునా కార్యకర్తలు, ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కలపర్రు టోల్ గేట్ నుండి జంగారెడ్డిగూడెం సమీపంలోని నరసన్నపాలెం వరకూ ఏలూరు జిల్లాలో చంద్రబాబు పర్యటన ప్రభంజనంలా సాగింది. పూర్వపు పశ్చిమ గోదావరి నలుమూలల నుండి నాయకులు, కార్యకర్తలు గోదావరి వరద ప్రవాహంలా వచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు విజయరాయి, వాసాలపల్లి క్రాస్ రోడ్, లింగపాలెం, చింతలపూడి, జంగారెడ్డిగూడెంలలో జరిగిన సభల్లో మాట్లాడారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన సభకు ఇసకేస్తే రాలనంత జనం హాజరయ్యారు. విజయరాయి గ్రామంలో వీధులన్నీ కిటకిటలాడాయి. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమ ప్రారంభం అనంతరం పలువురి ఇళ్లకు వెళ్లిన చంద్రబాబు ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇందుకోసం రూపొందించిన ప్రత్యేక ప్రశ్నావళిలోని ప్రశ్నలను అడిగి స్థానికులనుంచి సమాధానాలు రాబట్టారు. దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బాయి చౌదరిని లండన్ బాబు అంటూ చంద్రన్న చురకలు వేసినపుడల్లా జనం కేరింతలు కొట్టారు. తన పర్యటనకు అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నించారంటూ దెందులూరు ఎమ్మెల్యేపై చంద్రబాబు విరుచుకుపడ్డారు. ఇలాంటి వేషాలు వేస్తే లండన్ బాబును మళ్లీ లండన్ పంపుతామని హెచ్చరించారు. ప్రవాహంలా తరలివచ్చిన జనాన్ని చూసి ఆనందంతో మురిసిపోయిన చంద్రబాబునాయుడు సభల్లో మాట్లాడుతూ... పశ్చిమ గోదావరిలో నాకు ఘనస్వాగతం పలికారు. ఈ స్పందన చూసిన తరువాత ఇక ఏ అనుమానం లేదు. రాబోయే ఎన్నికల్లో 2014 ఎన్నికలకు మించిన ఫలితాలు రావడం ఖాయమన్నారు. వందలసార్లు తాను ఈ జిల్లాకు వచ్చినా గతంలో ఎన్నడూ ప్రజలనుంచి ఇంతటి స్పందన చూడలేదన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో వెల్లువెత్తుతున్న వ్యతిరేకతకు ఈ జనం నిదర్శనమని అన్నారు. తొలిరోజు పర్యటనలో చంద్రబాబునాయుడు సభలకు వచ్చిన జనసందోహంపై ఇంటిలిజెన్స్ ద్వారా అందిన నివేదికలు చూసి తాడేపల్లి ప్యాలెస్ లో ప్రకంపనలు చెలరేగాయి. రాబోయే రెండురోజుల్లోకూడా లక్షల్లో జనం హాజరయ్యే అవకాశం ఉందని నివేదికల్లో పేర్కొనడంతో వైసిపి నేతలకు ముచ్చెమటలు పడుతున్నాయి. చంద్రన్న సభలకు హాజరవుతున్న జనం రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులకు సంకేతంగా కన్పిస్తోంది.


మీరే నా బలం

# చంద్రన్నకు నీరాజనం


















S.V.S.R
EDICAL & GENERAL STO


ప్రొ: ప్రకాష్
సెల్: 99494 83851
84669 50330
జాహ్నవి ఎలక్ట్రానిక్స్

# మీ భవిష్యత్ నా బాధ్యత















# ఆత్మీయనేస్తం

































# 3రాజధానుల పేరుతో జగన్నాటకాన్ని ఎండగడదాం!

- సాగునీటి ప్రాజెక్టులను సత్వరమే పూర్తిచేయాలి
- రాయలసీమ డిక్లరేషన్‌ఆమోదించిన టిడిపి నేతలు

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి)

రాయలసీమ అభివృద్ధి, హక్కుల పరిరక్షణ కోసం తిరుపతి సమీపంలోని రేణిగుంటలో సమావేశమైన రాయలసీమ టిడిపి ముఖ్యనేతలు 30అంశాలతో డిక్ల రేషన్‌ను ఏకగ్రీవంగా ఆమోదించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీమంత్రి కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యాన రేణిగుంటలో జరిగిన ముఖ్యనేతల సమావే శం పలుకీలక నిర్ణయాలు తీసుకుంది. రాయలసీమకు న్యాయరాజధాని పేరుతో జగన్‌రెడ్డి ఆడుతున్న నాటకా న్ని ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని నిర్ణయించారు. హై కోర్టు అమరావతిలోనే ఉంటుందని సుప్రీంకోర్టులో చెప్పి...మరోవైపు కర్నూలులో హైకోర్టు పేరుతో ప్రాం తీయ విద్వేషాలను రెచ్చగొట్టాన్ని సమావేశం తీవ్రంగా ఖండించింది. ఈసమావేశానికి మాజీమంత్రులు అమ ర్‌నాథ్‌రెడ్డి, పల్లె రఘునాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారధి, టిడిపి జాతీయఅధికార ప్రతినిధి గురజా ల మాల్యాద్రి, మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి, పార్టీ సీనియర్ నేతలు పయ్యావుల కేశవ్,కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, సోమిశెట్టి వెంకటేశ్వ ర్లు, సుగుణమ్మ తదితరులు హాజరయ్యారు.

1. కృష్ణారివర్ మేనేజ్ మెంట్ బోర్డ్ (KRMB) కేంద్ర కార్యాలయాన్ని కర్నూలుకు తరలించాలి.
2. పెండింగ్ ప్రాజెక్ట్ నిర్మాణాలకు చంద్రబాబు ప్రభుత్వం ఐదేళ్లలో రూ.10,747 కోట్లు ఖర్చు చేయగా, జగన్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వం మూడున్నరేళ్లు దాటుతున్నా అందులో 30 శాతం కూడా ఖర్చు చేయకపోవడం అన్యాయం - టిడిపి ప్రభుత్వం కన్నా ఎక్కువ అప్పులు చేశారు. ఎక్కువ పన్నులు పెంచారు కనుక రాయలసీమ సాగు, త్రాగునీటి ప్రాజెక్టులకు కనీసం రూ.15వేల కోట్లు విడుదల చేయాలి.
3. ప్రత్యేక హోదా సాధించి రాయలసీమలో పారిశ్రామిక ప్రగతిని సాధించాలి - ఉద్యోగాలు పెంచాలి.(కియా తరహాలో)
4. బుందేల్ ఖండ్ తరహా ప్యాకేజీ సాధించాలి - దారిమళ్లించిన కేంద్రం విడుదల చేసిన వెనుకబడిన ప్యాకేజీ నిధుల్ని వెంటనే తిరిగి రాయలసీమలో ఖర్చు చేయాలి.
5. అందుబాటులో ఉన్న ఫలాన్ని ముందుగా కోసు కొని వినియోగించుకొంటారు విజ్ఞులు. తరువాత చిటారుకొమ్మనున్న దానికోసం ప్రయత్నించుతా రు. అంటే అన్ని క్లియర్‌గా వున్న హైకోర్టు బెంచు వెంటనే కర్నూలులో ఏర్పాటు చేయాలి.
6. టిడిపి ప్రభుత్వం ఎస్వీ వర్సిటీ వీసీగా ఎస్.సీ ప్రొఫెసరు, ఎస్.కె.డి. వర్సిటీకి బలిజ, ముస్లిమ్ ప్రొఫెసర్లను,కర్నూలు రాయలసీమవర్సిటీ, కుప్పం ద్రవిడ వర్సిటీలకు బిసి ప్రొఫెసర్లను వీసీలుగా నియమించడమైంది.ఇదే విధంగా ఇప్పుడు కూడా సామాజిక న్యాయంచేయాలి. టిటిడి బోర్డు నియా మకంలో కూడసామాజికఅన్యాయాన్ని సరిదిద్దాలి.
7. అన్నమయ్య డ్యాం బాధితులకు పరిహారం, పున రావాసంలో జాప్యాన్ని నివారించాలి. డ్యాం గల్లం తు కారణమైన ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలి.




8. అనంత-అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవేకు, రాయల సీమ రైల్వే ప్రాజెక్టులకు రాష్ట్ర వాటా నిధుల్ని వెంటనే విడుదల చేసి వాటిని పూర్తి చేయాలి.
9. వివేకానందరెడ్డి హత్యలో సూత్రదారులకు శిక్షపడే లా చేసి రాయలసీమలో హత్యా రాజకీయాల్ని నివారించాలి.
10. కడప స్టీల్ ఫ్యాక్టరీకి నిధులు కేటాయించాలి. ఓబుళాపురం ఐరన్ ఓర్ గాలి జనార్ధనరెడ్డికి కాకుండా కడప స్టీల్ ఫ్యాక్టరీకి కేటాయించాలి.
11. లేపాక్షి నాలెడ్జ్ హబ్లోని 8వేల ఎకరాల భూముల్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పరిశ్రమలు నెలకొ ల్పాలి-లేదా భూములిచ్చిన రైతులకు తిరిగి ఇచ్చివేయాలి.
12. హార్టికల్చర్ పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి.
13. రద్దు చేసిన డ్రిప్ పరికరాలు గతంలో వలె 90 శాతం సబ్సిడీతో పునరుద్ధరించాలి.
14. బాబ్లీ తరహాలో కృష్ణానదిపై ఎగువ రాష్ట్రాలు నిర్మి స్తున్న అక్రమ ప్రాజెక్టుల్ని అడ్డుకోవాలి.
15. ఎర్ర చందనం మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలి.
16. దారి మళ్లించిన పంచాయితీ, పురపాలిక సంస్థల కేంద్ర నిధుల్ని వెంటనే స్థానిక సంస్థలకు తిరిగి ఇచ్చి వికేంద్రీకరణకు తోడ్పడాలి.
17. పార్లమెంట్ ద్వారా రాజ్యాంగానికి సవరణ చేయ కుండా మూడు రాజధానులు చేసే అధికారం శాసనసభకు లేదని ఉన్నత న్యాయస్థానాలు తీర్పు లు స్పష్టం చేసి వున్నాయి. ఇది తెలిసి కూడా రాజ కీయ లబ్దికోసంమూడు ముక్కలాటతో ప్రాంతీయ, కులచిచ్చు పెట్టి అలజడులు సృష్టించి శాంతికి విఘాతం సృష్టించే కుట్రలు మానుకోవాలి.
18. పరిశ్రమలపై దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి-పొల్యూషన్ పేరుతో వేలాది మందికి ఉపాధి, ఉద్యోగాలు కల్పించే పరిశ్రమల మూసి వేత కుట్రలు విడనాడాలి.
19. ప్రయివేటు భూముల్ని, దేవాదాయ భూములు, వక్ఫ్,చర్చిభూములు,చెరువుల్ని,కొండల్ని కబ్జాచేస్తు న్న కబ్జాకోరులైన నేతలపై చర్యలు తీసుకోవాలి.
20. ముంపు రైతులకు పరిహారం, పునరావాసం కల్పించి రిజర్వాయర్లలో పూర్తిస్థాయిలో నీరు నిల్వ చేయాలి.
21. హంద్రీనీవా, గాలేరునగరి రెండవ దశ పనులకు తగు స్థాయిలో నిధులు విడుదల చేయాలి.
22. వేదవతి, గుండ్రేవుల, ఆర్ఎస్ పనులు పూర్తి చేయాలి.
23. ముచ్చుమర్రిలో పెండింగ్లో వున్న 13 పంపుల ఏర్పాటు పనులను వెంటనే పూర్తి చేయాలి.
24. హంద్రీనీవా కెనాల్ సామర్థ్యం 3850 క్యూసెకుల నుండి 10వేల క్యూసెక్కులకు పెంచాలి.
25. అమరావతిలోని వైకుంటపురం బ్యారేజీ లిఫ్ట్ నుం డి బొల్లాపల్లి రిజర్వాయర్కు గోదావరి జలాలు తరలించి వాటిని బనకచర్లకు అనుసంధా నించాలి.
26. సిద్దేశ్వరం అలుగు నిర్మాణానికి కేంద్ర అనుమతి సాధించాలి.
27. రాయలసీమలో బోర్లు అధికంగా వున్నందున మోటార్లకు మీటర్లు బిగించే మోటార్లకు మీటర్లు పెట్టి రైతు మెడకు ఉరివేయరాదు.
28. సోమశిల - స్వర్ణముఖి పెండింగ్ పనులకు నిధులు కేటాయించాలి.
29. హెచ్.ఎల్.సీ. మోడర్నైజేషన్ పనులు చేపట్టాలి.
30. రాయలసీమ జీవనాడి కృష్ణాజలాలు మూడు ప్రాజెక్టులపై వివాదం వుంటే కేంద్ర జలశక్తి కమిషన్ నోటిఫికేషన్ ద్వారా 107 ప్రాజెక్టులు స్వాధీనం చేసుకొన్నది. పెన్నా బేసిన్ ప్రాజెక్టుల కూడా నోటిఫికేషన్ ఎలా ఇస్తారు? విభజన చట్టం 11వ షెడ్యూల్డ్ హంద్రీనీవా, గాలేరు నగరిని పొందుపరచడమైంది. అయినా ఈ రెండింటిని కూడా కేంద్ర జలశక్తి కమిషన్ నాన్ అప్రూవ్ ప్రాజెక్టులుగా జాబితాలో పేర్కొనడం రాయలసీమ ప్రయోజనాలకు గొడ్డలివేటు కదా? కృష్ణా, గోదావరి జలాల్లో దిగువ రాష్ట్రమైన ఏపీకి బచావత్ కమిషన్ ప్రత్యేక హక్కులు కల్పించింది. ఈ హక్కుల్ని కేంద్రానికి దారాదత్తం చేయడం జగన్ రెడ్డి ప్రభుత్వం రాయలసీమకు ద్రోహం చేయడం కాదా?

పై 30 ప్రజా డిమాండ్లు నెరవేర్చి ప్రభుత్వం సీమ సమగ్రాభివృద్ధికి తోడ్పడాలి. ఈ బాధ్యతల నుండి తప్పించుకోవడానికి హైకోర్టు పేరుతో శ్రీబాగ్ పేరుతో, ప్రాంతీయ, కుల చిచ్చు పెట్టడం రాయలసీమకు హాని చేయడమే అవుతుంది. కనుక రాజకీయ స్వార్థప్రయోజనాల కోసం తెస్తున్న విచ్ఛిన్న వాదాన్ని విడనాడి రాయలసీమ సమగ్రాభివృద్ధికి పై 30 అంశాల డిక్లరేషను అమలు చేయాలని తిరుపతి సదస్సు డిమాండ్ చేస్తున్నది.

# 5 లక్షల మంది విద్యార్థులకు విద్యా దీవెన కోత

- ఈ పేరుతో అవినీతి పుత్రిక సాక్షికి రూ.100 కోట్లు
- ఫీజు రీయింబర్స్ మెంట్‌లో విద్యార్థులకు తీవ్ర అన్యాయం
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు



అమరావతి, నవంబరు 30(చైతన్యరథం): తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజ్ రీయంబర్స్ మెంట్ అందిస్తే, జగన్‌రెడ్డి ప్రభుత్వం కేవలం 11 లక్షల మందికి ఇచ్చిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు తెలిపారు. అదీ కూడా విడతల వారీగా ఇచ్చి ప్రచారం మాత్రం ఆర్భాటంగా చేసుకుంటుందని బుధవారం ఆయన ఒక ప్రకటనలో మండిపడ్డారు. ఫీజులను ఏటా నాలుగు విడతలుగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో వేస్తామని ఆర్భాటంగా ప్రకటించి మూడు విడతలు మాత్రమే విడుదల చేస్తూ నాలుగో విడత ఎగ్గొడుతున్నట్లు తెలిపారు. 2021-22 4వ క్వార్టర్ నగదు ఇప్పటికీ విడుదల చేయకపోవడంతో విద్యాసంస్థల నిర్వాహకులు పరీక్షలు రాయనీయబోమని విద్యార్థులకు తాఖీదు ఇస్తున్నారన్నారు. మోసకారి సంక్షేమాన్ని అమలు చేస్తున్నారని మండిపడ్డారు. పత్రికా ప్రకటనల పేరుతో జగన్‌రెడ్డి అవినీతి పుత్రిక సాక్షికి దోచిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క విద్యా దీవెనకే ఏడాదికి రూ.20 కోట్లు చొప్పున 5 ఏళ్లకు రూ.100 కోట్లు ఒక్క సాక్షికే ప్రజాధనాన్ని దోచిపెట్టారని వివరించారు. అంతే కాకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంఖ్యను తగ్గించి విద్యను దూరం చేస్తున్నారని పేర్కొన్నారు.

### ఫీజు రీయింబర్స్ మెంట్‌లో విద్యార్థులకు అన్యాయం

2018-19లో టీడీపీ ప్రభుత్వం 3,47,567 మంది ఎస్సీ విద్యార్థులకు ఫీజ్ రీయంబర్స్‌మెంట్ చేస్తే,2021-21లో జగన్‌రెడ్డి ప్రభుత్వం 1, 31,715 మంది విద్యార్థులను తగ్గించి 2,15,852 మంది విద్యార్థులకు మాత్రమే ఇచ్చినట్లు వివరించారు. జీవో నెం.77 ద్వారా ప్రైవేట్, ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్ కళాశాలల్లో చదివే పీజీ విద్యార్థులకు విద్యాదీవెన నిలిపివేసి బడుగు బలహీన వర్గాలకు ఉన్నత చదువు లను దూరంచేశారని ధ్వజమెత్తారు. జగన్‌రెడ్డి అనాలోచిత, అవగాహనా రాహిత్య నిర్ణయాలతో మూడున్న రేళ్ల పాలనలో విద్యారంగాన్ని భ్రష్టుపట్టించి విద్యార్థుల భవిష్యత్‌ని నాశనం చేశారని దుయ్యబట్టారు. టీడీపీ హయాంలో అమలు చేసిన విదేశీ విద్య, పీజీ విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్, ఎన్టీఆర్ విద్యోన్నతి, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ వంటి పథకాలు రద్దు చేసి విద్యార్థులకు ద్రోహం చేశారని అచ్చెన్నాయుడు మండిపడ్డారు.

# రూ.45,303 కోట్ల ఆర్బీఐ అప్పుతో నంబర్ 1కు చేరిన ఏపీ

- మహారాష్ట్రను అధిగమించిన రాష్ట్రం
- ఆల్ ఇండియా బెగ్గర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బురిడీ బుగ్గన అర్హుడు
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం



అమరావతి, నవంబరు 30(చైతన్యరథం): ఆర్.బి.ఐ. నుంచి సేకరించిన అప్పుల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నంబర్ 1గా నిలిచిందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం ఎద్దేవా చేశారు. నవంబరు 29న ఆర్బీఐ విడుదల చేసిన రాష్ట్రాల సెక్యూరిటీల ఆక్షన్ వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా రూ.1500 కోట్లు అప్పు తీసుకున్నట్లు బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. దాంతో మన రాష్ట్రం మహా రాష్ట్రను కూడా దాటేసి ఆర్బీఐ అప్పుల్లో నంబర్ 1గా నిలిచిందని పేర్కొన్నారు. 2022-2023 ఆర్థిక సంవత్సరంలో 2022 ఏప్రిల్-1 నుంచి నవంబరు-29 వరకు ఆర్బీఐ సెక్యూరిటీ బాండ్ల వేలం ద్వారా రూ.45,303 కోట్లు అప్పులు తీసుకుని ఏపీ మొదటి స్థానంలో నిలిచిందని వివరించారు. సెక్యూరిటీల ఆక్షన్ల ద్వారా ఆర్బీఐ నుంచి అత్యధిక అప్పులు తీసుకున్న మొదటి 15 రాష్ట్రాల వివరాలను తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రూ.45,303 కోట్లు, మహారాష్ట్ర రూ.45వేల కోట్లు, రూ.43వేల కోట్లు, పశ్చిమ బెంగాల్ రూ.30వేల కోట్లు, పంజాబ్ రూ.29,055 కోట్లు, హర్యానా రూ.26,500కోట్లు,రాజస్థాన్ రూ.25,500 కోట్లు, తెలంగాణ రూ.25,500 కోట్లు, గుజరాత్ రూ.24వేల కోట్లు, బీహార్ రూ.19వేల కోట్లు, కర్నాటక రూ.16వేల కోట్లు, కేరళ రూ.14,436 కోట్లు, ఉత్తరప్రదేశ్ రూ.14 వేల కోట్లు, అస్సాం రూ.12,100 కోట్లు, మధ్యప్రదేశ్ రూ.12వేల కోట్లు తీసుకున్నట్లు వివరించారు. ఏపీ చేసినంత అప్పు దేశంలో మరే రాష్ట్రం చేయలేదు.

దేశంలోనే అత్యధిక స్థూల ఉత్పత్తి గల మహారాష్ట్ర కేవలం రూ.45 వేల కోట్లు ఆర్.బి.ఐ. నుంచి అప్పు చేయగా, ఏపీ మాత్రం రూ.45,303 కోట్లు చేసి ప్రథమ స్థానంలో నిలిచింది. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడు వాటికి ఉన్న అప్పుల పరిమితిలో ఇప్పటి వరకు వరుసగా 59.3 శాతం, 51.2శాతం మాత్రమే వినియోగించుకున్నట్లు తెలిపారు. మరో పొరుగు రాష్ట్రం కర్నాటక అయితే అత్యంత తక్కువగా వారికున్న అప్పుల పరిమితిలో 20.9 శాతం మాత్రమే వినియోగించుకుందన్నారు.

ఆంధ్రప్రదేశ్ మాత్రం మొదటి ఎనిమిది నెలల్లోనే సంవత్సరం మొత్తానికి చేయాల్సిన అప్పును మించిపోయి 101.6శాతం అప్పులు ఒక్క ఆర్బీఐ నుంచే చేసిందని పేర్కొన్నారు. ఎంతో వెనుకబడిన ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం ఈ ఏడాది ఆర్బీఐ నుంచి ఒక్క రూపాయి కూడా అప్పు తీసుకోలేదని తెలిపారు. మన ప్రక్కనే ఉన్న ఒరిస్సా సైతం నయాపైసా అప్పు చేయలేదన్నారు. ఈశాన్య రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్, త్రిపుర కూడా ఈ ఏడాది ఆర్బీఐ నుంచి ఎటువంటి అప్పులు తీసుకోలేదని వివరించారు.

### బురిడీ బుగ్గనను ఆల్ ఇండియా బెగ్గర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌ని చేయడం సముచితం

నిత్యం అబద్దాలతో ప్రజలను ప్రక్కదారి పట్టించే ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రజలకు ఇప్పుడేం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆర్థిక అత్యయిక పరిస్థితి దాపురించేందుకు జగన్ రెడ్డి, బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిలే కారణమని మండిపడ్డారు. ఢిల్లీ వీధుల్లో బొచ్చె పట్టుకుని తిరుగుతూ బిజీగా కనిపించే బురిడీ బుగ్గన ఆల్ ఇండియా బెగ్గర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చేస్తే సముచితంగా ఉంటుందని ఎద్దేవా చేశారు. ఈ అప్పులు మొత్తం భవిష్యత్తు తరాలపై పడి మోయలేని భారమవుతుందని పట్టాభిరాం హెచ్చరించారు.

# దుర్బుద్ధితో టీచర్లను
# ఎన్నికల విధులకు దూరం పెడుతున్న జగన్

- తన గొయ్యి తానే తవ్వుకుంటున్న జగన్ రెడ్డి
- 1952 నుంచి ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు
- వారు చేసిన తప్పేంటో ముఖ్యమంత్రి చెప్పాలి
- మాజీ ఎమ్మెల్సీ ఏ.ఎస్.రామకృష్ణ

అమరావతి,నవంబరు 30(చైతన్యరథం): ఉపాధ్యాయులు, ఉద్యోగులకు చేసిన ద్రోహానికి వచ్చేఎన్నికల్లో వారు తనను ఎక్కడ ఓడించడానికి పనిచేస్తారోనని జగన్‌రెడ్డి భయపడుతున్నట్లు మాజీ ఎమ్మెల్సీ ఏ.ఎస్. రామకృష్ణ చెప్పారు. ఆ భయంతోనే ఉపాధ్యాయుల్ని ఎన్నికల విధుల నుంచి తప్పించాడన్నారు.

ఆవలిస్తే పేగులు లెక్కపెట్టగల సామర్థ్యం వారికుందనే వాస్తవాన్ని ముఖ్యమంత్రి గ్రహిస్తే మంచిదని హితవుపలికారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ జాతీయకార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... ఎన్నికల విధులను బోధ నేతర పనిగా పరిగణించి ఉపాధ్యాయులను ఎన్నికలకు దూరంగా పెట్టడం జగన్‌రెడ్డి, ఆయన ప్రభుత్వ భయానికి నిదర్శనం. 1952 నుంచి ఉపాధ్యాయులు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే జగన్ రెడ్డి పుట్టక ముందే టీచర్లు ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్నారు. ఎన్నికల విధుల్లో ఉపాధ్యాయులు పాల్గొనకపోతే, వారిని శిక్షించేలా కేంద్ర ఎన్నికల సంఘం చట్టంకూడా చేసింది. ఎన్నికల విధులు, జనగణన లెక్కల్లో ఉపాధ్యాయులు పాలు పంచుకునే ప్రక్రియ అనాది నుంచీ వస్తున్నదే. ఉపాధ్యాయులు బోధనేతర పనుల్లో పాల్గొనకూడదంటున్న ముఖ్యమంత్రి నాడు-నేడు పనుల పేరుతో ఇన్నాళ్ల నుంచీ టీచర్లను ఎందుకు ఇబ్బంది పెడుతున్నాడో సమాధానం చెప్పాలి. మద్యం దుకాణాల ముందు టీచర్లను కాపలా పెట్టడం ఎలాంటిపని అని ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తున్నాం.

## మరుగుదొడ్ల ఫొటోలు తీయడం ఉపాధ్యాయులు పనా?

మరుగుదొడ్ల ఫొటోలు తీయడం ఉపాధ్యాయులు చేయాల్సిన పనా? ప్రభుత్వ యాప్ లు నిర్వహించాలని జగన్ రెడ్డి ప్రభుత్వం టీచర్లను ఎందుకు ఒత్తిడి చేస్తోంది? గుంటూరు జిల్లాలో ఎంతమంది టీచర్లు నాడు-నేడు పనుల్లో డిప్యుటేషన్ పై పనిచేస్తున్నారో ప్రభుత్వానికి తెలియదా? ఏ టీచర్ ఎక్కడ పనిచేస్తున్నారో, ఏ పని చేస్తున్నారనే వివరాలు



కూడా ఉన్నాయి. టీచర్లు చేస్తున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పర్యవేక్షణ, కమాండ్ కంట్రోల్ నిర్వహణ, కన్‌స్ట్రక్షన్ పనుల పర్యవేక్షణ లాంటివి బోధనాపరమైన పనులని ప్రభుత్వం భావిస్తోందా? ఏ బోధనేతర పనుల్లో అయితే ఇప్పుడు ఉపాధ్యాయులున్నారో, వాటి నుంచి ప్రభుత్వం తక్షణమే వారిని తప్పించగలదా అని ప్రశ్నిస్తున్నాం. టీచర్లను ఎలక్షన్ డ్యూటీ నుంచి తప్పించినంత తేలిగ్గా, ఎయిడెడ్ కళాశాలలు, పాఠశాలలు, ప్రభుత్వ కళాశాలలు పాఠశాలల్ని, ఇతర ప్రభుత్వ భవనాల్ని ఎన్నికలకు ఉపయోగించుకోకుండా జగన్ రెడ్డి జీవో ఇవ్వగలడా? మా ప్రభుత్వం ఏదైనా చేయగల దనే సందేశం ఇవ్వడానికే జగన్ రెడ్డి ఈ పనిచేశాడనిచెప్పాలి.

## విద్యార్థుల్ని విద్యకు దూరం చేయడమేనా విద్యాసంస్కరణలా?

విద్యారంగ వినాశనమే ధ్యేయంగా ముఖ్యమంత్రి అవలంభిస్తున్న విధానాలను ప్రజలంతా గమనిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ నిర్వాకంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 4 లక్షల మంది విద్యార్థులు విద్యకు దూరమయ్యారు. అదేనా ముఖ్యమంత్రి ప్రగల్భాలుపలికే విద్యారంగ సంస్కరణ? జీవో

## హామీలు అమలు చేయమని కోరడమే వారు చేసిన నేరమా?

ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిష్కరిస్తానంటేనే జగన్ రెడ్డి గెలుపు కోసం గురువులంతా గత ఎన్నికల్లో మూకుమ్మడిగా ఆయనకు సహకరిం చారు. గెలవడం కోసం ఎవరూ చెప్పనన్ని అబ ద్ధాలు జగన్‌రెడ్డి చెప్పారు. అధికారంలోకి వచ్చాక కూడా అవే అబద్ధాలు, మోసాలు. ప్రజలతోపాటు ఉపాధ్యాయులు, ఉద్యోగుల్ని కూడా వంచిస్తున్నా రు. ఉపాధ్యాయులు ఏంతప్పు చేశారని ఎన్నికల విధుల నుంచి వారిని ముఖ్యమంత్రి తప్పించారు? మెరుగైన ఫిట్ మెంట్ కావాలని, డీఏలు సకాలం లో ఇవ్వాలని, పీఎఫ్ బకాయిలు చెల్లించాలని, సీపీఎస్ రద్దుచేయాలని కోరడమే వారి తప్పా? జగన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరడమే ఉపాధ్యాయులు చేసిన నేరమా? ఉపా ధ్యాయుల విజ్ఞప్తులను, ఉద్యోగుల వేదనను ముఖ్య మంత్రి పెడచెవిన పెట్టారు. ఆఖరికి సరిగా పని చేయరంటూ ఉపాధ్యాయులు, ఉద్యోగులపైకి ప్రజ ల్ని ఉసిగొల్పి తన పబ్బం గడుపుకునే హీనస్థితికి ముఖ్యమంత్రి దిగజారాడు. అయినా వారు భరిం చారు. పోలీసుల సాయంతో ప్రభుత్వం ఎంతగా అడ్డుకోవాలని చూసినా ఉపాధ్యాయులు 'ఛలో విజయవాడ'ను విజయవంతంచేశారు. ఆ సమయం లో ఉపాధ్యాయుల దెబ్బకు భయపడిన జగన్‌రెడ్డి ఆఖరికి డీజీపీని కూడా మార్చారు.అది జరిగినప్ప టి నుంచే ఆయన ఉపాధ్యాయవర్గంపై కక్షకట్టాడు.

117తో పాఠశాలల్ని నాశనం చేశాడు. ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదు. విద్యా ప్రమాణాల పెంపులో ప్రధానపాత్ర పోషించేది ఉపాధ్యాయులేనన్న సంగతి ముఖ్యమంత్రికి తెలియదా? పనిభారంతో ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయులకు ఇతర విధులు అప్పగించవద్దని ఎప్పటి నుంచో సంఘనేతలు కోరుతున్నారు. కానీ, వారి విజ్ఞప్తులను ఈ ప్రభుత్వం పెడచెవిన పెడుతూ వస్తోంది.

## ఎన్నికల విధుల నుంచి టీచర్లను తప్పిస్తే జగన్ రెడ్డి గెలుస్తాడా?

తనకు, తన ప్రభుత్వానికి 95 శాతం టీచర్లు వ్యతిరేకంగా ఉన్నారని ముఖ్యమంత్రికి అర్థమైంది. ఆ భయంతోనే ఉన్నపళంగా ఆయన వారిని ఎన్నికల విధుల నుంచి తప్పించారు. వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగుల సాయంతో రిగ్గింగ్ చేసి వచ్చేఎన్నికల్లో గెలవాలన్న దుర్బుద్ధి ముఖ్యమంత్రికి లేకపోతే, ఉపాధ్యాయులను ఎన్నికల విధుల నుంచి తప్పించరు. టీచర్లను తప్పించినంతమాత్రాన జగన్ రెడ్డివచ్చే ఎన్నికల్లో గెలుస్తాడా? ఆవలిస్తే పేగులు లెక్కపెట్టే సామర్థ్యం ఉపాధ్యాయులకుందని తెలుసుకోండి. చేతి సైగలు, కంటి భాషతో పనిచేసే తెలివితేటలు వారికున్నాయని గుర్తుంచుకోండి. ఉపాధ్యాయులు పనితీరునచ్చే కేంద్రం వారికి ఎన్నికల విధులు, జనగణన అప్పగిస్తోంది. ఒక రకంగా అయితే టీచర్లను ఎన్నికల విధుల నుంచి తప్పించి ముఖ్యమంత్రి మంచిపనే చేశారు. వారి ఆలోచనలు రాటుదేలేలా, వ్యూహాలతో ముందుకెళ్లేలా వారిలో మరింత కసి, పట్టుదల పెరిగేలా చేసి, జగన్ రెడ్డి తనగొయ్యి తానే తవ్వుకుంటున్నాడు.

## ఒక్కో టీచర్ వెయ్యి మందిని ప్రభావితం చేయగలరు

ఒక్కో ఉపాధ్యాయుడు 1000 మంది ఓటర్లని ప్రభావితం చేయగలడని తెలుసుకోండి. ఎన్నికల విధుల్లో పాల్గొనడం టీచర్లకు కూడా పెద్దగా ఇష్టముండదు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతోనే ఆ పనిచేస్తున్నారు. కానీ, వారిని ఎన్నికల విధుల నుంచి తప్పించడం ద్వారా జగన్‌రెడ్డి తన పతనాన్ని తానే కోరితెచ్చుకుంటున్నాడని రామకృష్ణ స్పష్టంచేశారు.

# చంద్రబాబు, లోకేష్‌లను టార్గెట్ చేసిన వైసీపీ నేతలు

- సంఘ వ్యతిరేకులతో చేతులు కలిపిన వైసీపీ నాయకులు
- ఇద్దరు నేతలకు పటిష్టమైన భద్రత కల్పించాలి
- ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీపికి లేఖ రాసిన వర్ల రామయ్య

అమరావతి, నవంబరు 30: వైసీపీ నేతలు సంఘవ్యతిరేక శక్తులతో చేతులు కలిపి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి లోకేష్‌లను వైసీపీ నేతలు టార్గెట్ చేశారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీపికి లేఖ రాశారు. రాప్తాడు వైసీపీ ఎమ్మెల్యే సోదరుడు తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి చంద్రబాబు నాయుడు, లోకేష్ లపై అత్యంతనీచమైన, అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశారని వివరించారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి చంద్రబాబు,



లోకేష్‌ల భద్రతకు సంబంధించి లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. 2019 ఆగస్టులో చంద్రబాబు నాయుడు నివాసంపై భద్రతా నిబంధనలకు వ్యతిరేకంగా డ్రోన్‌లు ఎగురవేసినట్లు తెలిపారు. 2021 సెప్టెంబరులో వైసీపీ ఎమ్మెల్యే జోగి రమేష్ చంద్రబాబు నాయుడు ఇంటిపై దాడికి ప్రయత్నించాడన్నారు. 2022 ఆగస్టులో కుప్పం పర్యటనలో వైసీపీ గూండాలు హింసాత్మక చర్యలకు పాల్పడి పర్యటనను అడ్డుకున్నట్లు తెలిపారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ భరత్ ల ఆదేశాలతో వైసీపీ గూండాలు చంద్రబాబుపై దాడి చేసేందుకు ప్రయత్నించినట్లు పేర్కొన్నారు. చంద్రబాబు, లోకేష్‌లపై దాడి చేసేందుకు కుట్రపూరితంగా కొందరు వైసీపీ నాయకులు సంఘ వ్యతిరేకులతో కుమ్మక్కయ్యారని స్పష్టమవుతోందన్నారు. అందులో భాగంగానే వారిపై బహిరంగంగా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని తెలిపారు. తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించాలని కోరారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ బహిరంగ బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు, లోకేష్ ల భద్రతా ఏర్పాట్లను ఏకకాలంలో సమీక్షించి తక్షణమే కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. లోకేష్‌కు వ్యక్తిగత సెక్యూరిటీ బృందాలను పెంచి ఫూల్ ప్రూఫ్ భద్రత కల్పించాలని కోరారు. చంద్రబాబు, లోకేష్‌లను దుర్భాషలాడిన తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డిని అరెస్ట్ చేయాలన్నారు. భవిష్యత్తులో ఇటువంటి విశృంఖలమైన, అసహ్యకరమైన వ్యాఖ్యలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వర్ల రామయ్య ఆ లేఖలో కోరారు.

# నేతిబీరలో నెయ్యిలా సామాజికన్యాయం, అభివృద్ధి వికేంద్రీకరణ

- ఏ నియామకాల్లోనైనా కడప జిల్లాకు, రెడ్డి వర్గానికే ప్రాధాన్యం
- ఇదీ జగన్ రెడ్డి పాలన
- టీడీపీ అధికారప్రతినిధి సయ్యద్ రఫీ

అమరావతి, నవంబరు 30(చైతన్యరథం): ముఖ్యమంత్రి పదవి చేపట్టినప్పటి నుంచీ ఏ పనిచేసినా తన వర్గప్రయోజనాలు కోసమే జగన్‌రెడ్డి పనిచేస్తున్నాడని తెలుగుదేశంపార్టీ అధికారప్రతినిధి సయ్యద్ రఫీ మండిపడ్డారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... జగన్‌రెడ్డి సామాజిక న్యాయం, అభివృద్ధి వికేంద్రీకరణ అని జపంచేస్తూ రెడ్లు తప్ప ఇతరవర్గాల వారెవరూ ఎందుకూ పనికిరారు అన్నవిధంగా వ్యవహరిస్తున్నాడు. జగన్‌రెడ్డి పాలనలో నామినేటెడ్ పోస్టులతో పాటు ప్రభుత్వాధికారుల నియామకంలోనూ సామాజికన్యాయం కొరవడింది. తనకు కావాల్సిన ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకునే జగన్‌రెడ్డి ప్రభుత్వాధికారుల నియామకాలు చేపట్టాడు. ఒకే జిల్లాకు, ఒకే సామాజిక వర్గానికి చెందినవారికే జగన్ ఎందుకు ప్రాధాన్యం ఇచ్చాడో సమాధానం చెప్పాలి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన నిజాయితీపరులైన అధికారుల్ని కాదని, లిస్ట్‌లో 15 స్థానంలో ఉన్న రెడ్డి వర్గానికి చెందిన రాజేంద్రనాథ్‌రెడ్డికే జగన్ డీజీపీ పదవి ఎందుకిచ్చాడు? టీటీడీ చైర్మన్ సహా సలహాదారులు, విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్లు, పోలీస్‌శాఖలోని కీలక స్థానాలను తన వర్గానికే జగన్ కట్టబెట్టాడు. జగన్‌రెడ్డి 800 నామినేటెడ్ పదవుల్ని రెడ్లకు అప్పగించి, రెడ్లపై తనకున్న ప్రేమను, ఇతరులపై తనకున్న నిర్లక్ష్యాన్ని



చాటుకున్నాడు.

## మంత్రి ఎవరైనా పెత్తనం రెడ్లదే !

ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీలకు మంత్రి పదవులిచ్చినా, వారిపై పెత్తనం మాత్రం అంతిమంగా రెడ్లకే కట్టబెట్టాడు. అదేవిధంగా వైసీపీ జిల్లా అధ్యక్ష పదవుల్లో ఎవరైనా నిమ్నవర్గాల వారుంటే, వారిపై పెత్తనాన్ని కూడా రెడ్లకే అప్పగిస్తున్నాడు. విధులు, నిధులు లేకుండా కార్పొరేషన్లు ఏర్పాటుచేసిన జగన్‌రెడ్డి, వాటిని బుట్టబొమ్మల్లా మార్చాడు. కార్పొరేషన్ల అధ్యక్షులు, చైర్మన్లు ఉత్సవవిగ్రహాలుగా మారారు. పదేపదే అభివృద్ధి, అధికార వికేంద్రీకరణ గురించి మాట్లాడే జగన్ ప్రభుత్వంలో కడప జిల్లా అధికారులకు అగ్రస్థానం ఇవ్వడం ఏమిటి? కులపిచ్చితో తాను వ్యవహరిస్తూ, టీడీపీపై పనిగట్టుకొని ఆరోపణలు చేయడం జగన్ రెడ్డికి అలవాటుగా మారింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఓట్లతో అధికారంలోకి వచ్చి, రెడ్ల ప్రభుత్వాన్ని నడుపుతున్న జగన్‌కు సామాజిక న్యాయం ఊసెత్తే అర్హతలేదు. తాను ముఖ్యమంత్రి అయ్యాక రెడ్లకు తప్ప, ఏ వర్గానికి ఎలాంటి మేలు చేశాడో జగన్‌రెడ్డి చెప్పగలడా? తేనెతుట్టెలోని తేనెంతా తన వర్గానికి పోస్తూ, పనికిరానిపిప్పిని ఇతరులకు ఇస్తున్న జగన్ రెడ్డి, సామాజిక న్యాయం, అభివృద్ధి వికేంద్రీకరణ వంటి పెద్దమాటలు చెప్పడం పచ్చిబూటకం. డీఎస్పీ నియామకాల్లో 30 మంది కమ్మవారే ఉన్నారని గతంలో టీడీపీ ప్రభుత్వంపై జగన్ దుష్ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి అయ్యాక 30 మంది కాదు, కేవలం నలుగురేనని, హెూం మంత్రే అసెంబ్లీలో నిజం చెప్పారు. దుష్ప్రచారంతో ఎన్నికల్లో ప్రజల మధ్య జగన్ రెడ్డి విద్వేషాలు రేపాడు అనడానికి ఇంతకంటే రుజువేం కావాలి?

## విద్యార్థులను విద్యకు దూరం చేసిన జగన్ రెడ్డి

విద్యాదీవెన, వసతి దీవెన కార్యక్రమాలతో జగన్ రెడ్డి ఎందరు విద్యార్థులకు మేలుచేశాడో చెప్పాలి. విద్యార్థుల్నివిద్యకు, పాఠశాలలకు దూరంచేస్తూ జీవోలిచ్చిన జగన్ రెడ్డి, విద్యార్థు ల్ని ఉద్ధరిస్తున్నాడంటే నమ్ముతారా? టీడీపీ ప్రభుత్వంలో 16 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్ షిప్ లు అందితే, జగన్ వచ్చాక ఆ సంఖ్యను 10 లక్షలకు కుదించాడు. ప్రైవేట్ కాలేజీలు, యూనివర్శిటీల్లో చదివే విద్యార్థులకు జగనన్నవిద్యాదీవెన వర్తించకుండా జీవో ఇవ్వడం ఎలాంటి ఉద్ధరణో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. అధికారం, పదవులన్నింటినీ కేవలం తన వారికే కట్టబెట్టిన జగన్, సామాజికన్యాయం పేరుతో బడుగు, బలహీనవర్గాలను మోసం చేస్తున్నాడు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో సామాజిక న్యాయం, అభివృద్ధి వికేంద్రీకరణ కొరవడినందునే చంద్రబాబు సభలకు జనం పోటెత్తుతున్నారని రఫీ చెప్పారు.

తెలంగాణం

తెలంగాణ తెలుగు దేశం పార్టీ

# పేదలకు పక్కా గృహాల నిర్మాణ పథకానికి తూట్లు

- ఎన్టీఆర్ ఆశయాలకు తిలోదకాలు ఇచ్చారు
- డబుల్ బెడ్ రూం ఇండ్ల పేరుతో దగా చేశారు
- కరీంనగర్ పార్లమెంట్ సమీక్షలో కాసాని జ్ఞానేశ్వర్



హైదరాబాద్ (చైతన్యరథం), నవంబర్ 30: కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ ముఖ్యనేతల సమావేశం హైదరాబాద్ లోని ఎన్టీఆర్ భవన్ లో బుధవారం జరిగింది. ఈ సమావేశానికి కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు మంచె శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశంలో సభ్యత్వ నమోదు, పార్లమెంట్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, ఖాళీల భర్తీ వంటి సంస్థాగత అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న టీడీపీ టీఎస్ అధ్యక్షులు శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. దేశంలో పేదలకు పక్కా సిమెంట్ స్లాబ్‌తో కాంక్రిట్ భవనానికి నాంది పలికింది ఎన్టీఆర్ అంటూ.. ప్రస్తుత ప్రభుత్వం దీనికి తూట్లు పొడిచిందని విమర్శించారు. 4 తడికెలు, 6 వెదురు బొంగులు, 10 తాటాకులతో గుడిసెల స్థానంలో పేదలకు పక్కా ఇండ్ల నిర్మాణం టీడీపీ ప్రభుత్వం ప్రారంభిస్తే.. డబుల్ బెడ్ రూం ఇండ్ల పేరుతో ప్రస్తుత పాలకులు దానికి తూట్లు పొడిచారని, దగా చేశారని ధ్వజమెత్తారు. 2014 నుంచి ఇప్పటి వరకు ఎన్ని డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టారు? ఎన్ని ఇళ్లు పేదలకు పంపిణీ చేశారు? 2 లక్షల ఇండ్లు కడతామని చెప్పి 20 వేల ఇండ్లు కూడా పేదలకు పంపిణీ చేయలేదని ఆవేదన చెందారు.

## సింగరేణిని నష్టాల్లోకి నెట్టారు!

టీడీపీ హయాంలో సింగరేణిని లాభాల బాట పట్టించామని, 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, రూ.663 కోట్లు కేంద్రం నుంచి తెచ్చి లాభాల బాట పట్టిస్తే.. దానిని ఇప్పుడు నష్టాలోకి నెట్టారని జ్ఞానేశ్వర్ విమర్శించారు. చేనేత కార్మికుల పరిస్థితి దుర్భరంగా మార్చారని, బతుకమ్మ చీరల బిల్లులు కూడా పెండిరగ్ పెట్టారని మండిపడ్డారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం, మైనార్టీ సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేశారని ఆగ్రహించారు. స్థానికంగా ఉన్న సమస్యలను గుర్తించి వాటిపై పోరాటం చేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి తెలుగదేశం పార్టీని బలోపేతం చేయను న్నామని, ఇందుకోసం అన్ని స్థానిక సంస్థలలో పార్టీ అభ్యర్థులను ముందుగానే ప్రకటించనున్నామని అన్నారు. ఒక గ్రామ పంచాయతీలో 200 మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను క్రీయా శీలకం చేసుకుందామని తెలిపారు. చురుకైన యువతను గుర్తించాలన్నారు.

## 1982నాటి పరిస్థితులు పునరావృతం!

రాష్ట్రంలో 1982 నాటి విజయాన్ని పునరావృతం చేయడానికి యువతకు, మహిళలకు ప్రాధాన్యత ఇవ్వ నున్నట్లు జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. పనిచేసే వ్యక్తులకే బాధ్యతలను అప్పగించనున్నామని అన్నారు. టీడీపీ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్లాలని అన్నారు. రాబోయే రోజులలో ఇంటిం టికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమా న్ని చేపట్టను న్నామని అన్నారు. 35 వేల మంది పార్టీ సభ్యత్వం నియోజకవర్గంలో ఖచ్చితంగా జరగాలన్నదే పార్టీ ఆదేశమన్నారు. రాష్ట్ర పార్టీ నుంచి పార్లమెంట్ నియోజకవర్గానికి 14 మందిని సభ్యత్వ నమోదు నిపుణులను పంపిస్తున్నామని అన్నారు. వీరి ద్వారా నియోజకవర్గంలోని యువతకు సభ్యత్వ నమోదుపై శిక్షణ ఇప్పించాలని నియోజకవర్గ నాయకు లను జ్ఞానేశ్వర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శులు కల్యాడపు ఆగయ్య, గుర్రం వెంకటేశ్వర్లు గౌడ్, ఎంఎ నజీర్, దామెర సత్యం, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్, చొప్పదండి ఇన్‌ఛార్జ్ జనగాం అంజయ్య, హుస్నాబాద్ కో-ఆర్డి నేటర్ బత్తుల శ్రీనివాస్, సిరిసిల్ల ఇన్‌చార్జ్ అవునూరి దయాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### ఖమ్మంసభను విజయవంతం చేయండి

పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... 2015లో చంద్రబాబు చివరి మహబూబ్‌నగర్ పర్యటన తరువాత ఖమ్మం జిల్లా బహిరంగ సభకు 21న వస్తున్నారని, ఆ సభను అందరం కలిసికట్టుగా విజయవంతం చేసుకుందా మని అన్నారు. సంస్థాగతంగా పార్టీ పునర్ నిర్మా ణంలో భాగంగా సభ్యత్వ నమోదును వేగంగా జరు పుకోవాలని అన్నారు. అధినేత పర్యటన విజయ వంతానికి అనుబంధ సంఘాలు చురుకుగా పని చేయాలని కోరారు. సభ్యత్వ నమోదులో వస్తున్న సాంకేతిక సమస్యలపై ఐ టీడీపీ అధ్యక్షులు హరి కృష్ణ ఈ సమావేశంలో నివృత్తి చేశారు.

# కొత్త, పాతల కలయికతో టిడిపి పునర్నిర్మాణం

## కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపు

హైదరాబాద్(చైతన్యరథం), నవంబర్ 30: కొత్తవారికి స్వాగతం, పాతవారికి ఆహ్వానం..కొత్త, పాత కలయిక, చేరికలతో టిడిపిని పునాదులనుంచి పటిష్టం చేయనున్నట్లు తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్య క్షులు కాసాని జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం ఎన్టీ ఆర్ భవన్‌లో పెద్దపల్లి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున చేరికల సందర్భంగా మాట్లాడారు. కొత్తగా పార్టీలో చేరిన పెద్దపల్లి నాయకులకు పసుపు కండు వాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాసాని మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు ఇప్పటినుండే పార్టీ ని క్షేత్రస్థాయిలో సన్నద్ధం చేయనున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల్లో పోటీకి అభ్యర్థులను ఇప్పుడే ఖరారు చేస్తున్నట్లు ప్రకటించారు. వార్డు, డివిజన్, సర్పంచి, ఎంపిటిసి, జడ్ పిటిసి అభ్యర్థులే రాబోయే రోజుల్లో పార్టీకి సైనికుల్లాగా ముందుండి నడిపిస్తారని అన్నా రు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని, ప్రజాందోళనలతోనే ప్రజలకు దగ్గర కావాలని సూచించారు. పెద్దపల్లి బీసి సంక్షేమ సంఘం అధ్యక్షురాలు సిరవేణ స్వప్న ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరినవారిలో కలవేణ రాజయ్య, కొండముది వెంకటేశ్, సొల్లు రంజిత్, సునీత, కొండముది శ్రీలత, కంది సరిత, కవిత, నర్రా సాగర్, చిలకల రాజ్ కుమార్, నర్రా నరేష్, మేకల సతీశ్, మేకల నాగరాజు, కోమల, విజయ తదితరులు ఉన్నారు.



## బాలికలకు భద్రత కల్పించలేని కేసీఆర్

# దేశాన్ని ఉద్ధరిస్తారా?

- అఘాయిత్యాలకు పాల్పడే మృగాళ్లను కఠినంగా శిక్షించాలి
- టిడిపి జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న




హైదరాబాద్ (చైతన్యరథం), నవంబర్ 30: రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై కెసిఆర్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందని తెలుగుదేశంపార్టీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న దుయ్యబట్టారు. హైదరాబాద్ లోని ఎన్టీఆర్ భవన్ లో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ... మహిళలపై జరుగుతున్న ఈ అత్యాచారాలపై హెూం మంత్రి ఒక్క రోజు కూడా ఒక్క మాట మాట్లాడలేదు. జూబ్లీహిల్స్ లో జరిగిన సామూహిక అత్యాచారంపై ప్రభుత్వంలోని ఎవరూ మాట్లాడలేరు. ఇప్పుడు హయత్‌నగర్‌లో 10వ తరగతి విద్యార్థినిని తోటి విద్యార్థులు గ్యాంగ్ రేఫ్ చేసి ఆగస్టు నుంచి నరకం చూపించారు. మైనర్ పిల్లలలో ఇలా ఎందుకు జరుగుతున్నదనే అంశంపై సమీక్ష చేసిన పాపాన ప్రభుత్వం పోలేదు. స్కూల్‌కు వెళ్లాలన్నా, కాలేజీలకు వెళ్లాలన్నా, ఆఫీసుకు వెళ్లాలన్నా ఆఖరుకు మార్కెట్‌కు వెళ్లాలన్నా తిరిగి భద్రంగా మహిళలు వస్తారా అనే భయానక పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొందని ఆమె ఆందోళన వ్యక్తంచేశారు. విలేకరుల సమావేశంలో జ్యోత్స్న ఏమన్నారో ఆమె మాటల్లోనే...!

### మానవ అక్రమ రవాణాలో తొలిస్థానం

ఎన్‌సిఆర్‌బి నివేదిక ప్రకారం తెలంగాణ మానవ అక్రమ రవాణాలో తొలి స్థానంలో ఉంది. జువైనల్ చట్టం క్రింద నమోద్కెన కేసులలో (391) తెలంగాణ రాష్ట్రం 2వ స్థానంలో ఉంది. చిన్నారులకు సంబంధించిన చట్టాల క్రింద నమోదు అయిన కేసులలో (3870) తెలంగాణ రాష్ట్రం 4వ స్థానంలో ఉంది. దళిత మహిళలపై జరుగుతున్న అత్యాచార కేసుల్లో రాష్ట్రం 5వ స్థానంలో ఉన్నది. గిరిజన మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై నమోద్కెన కేసుల్లో తెలంగాణ రాష్ట్రం 6వ స్థానంలో ఉంది. ఈ ర్యాంకులను చూసి ముఖ్యమంత్రి, క్యాబినెట్ మంత్రులు సిగ్గుపడాలి. మహిళల పట్ల తమ ప్రభుత్వానికి ఎనలేని గౌరవం ఉందని బాల్క సుమన్ మాట్లాడడం సిగ్గుచేటు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాలపై ఎందుకు మాట్లాడలేక పోతున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలి. ఎన్‌సిఆర్‌బి నివేదికను టీఆర్‌ఎస్ నాయకులు కాదనగలరా?

### మూడురెట్లు పెరిగిన పోక్సో కేసులు

గత 8 సంవత్సరాల తెలంగాణలో ఫోక్సో కేసులు 3 రెట్లు పెరిగాయి. 2014లో ఫోక్సో చట్టం క్రింద 93 కేసులు మాత్రమే కాగా, 2020%--%21లో ఫోక్సో క్రింద 1750 కేసులు నమోదు అయ్యాయి. వీటిని చూసి ప్రభుత్వంలోని పెద్దలు తలదించుకోవాలి. 'చిన్నారులకు భద్రత కల్పించలేని కేసీఆర్ దేశాన్ని ఉద్ధరిస్తామని' మాట్లాడుతూన్నారు. రాష్ట్రంలో 'షీ టీం' ఉందని టీఆర్‌ఎస్ నాయకులు గొప్పగా మాట్లాడుతూ ఉంటారు. 2021 మొదటి 6 నెలలో 'షీ టీం'కు అందిన ఫిర్యాదులు 2803. ఇందులో గుర్తించిన నిందితులు 1251, మరి ఏమైంది ' షీ టీం'?

### క్రిమినల్స్ కు అడ్డాగా మార్చారు!

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఐటీ, ఫార్మా, బయోటెక్నాలజీ రంగాలలో 'హైదరాబాద్ బ్రాండ్'ను అంతర్జాతీయంగా సృష్టించించింది. టీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో హైదరాబాద్ నగరాన్ని క్రిమినల్స్‌కు అడ్డాగా మార్చింది. 2016లో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ రేట్ పరిధిలో ఫోక్సో చట్టం క్రింద 105 కేసులు నమోదు కాగా, 2021లో ఫోక్సో చట్టం క్రింది 178 కేసులు నమోదు అయ్యాయి. రాష్ట్రం ఎక్కడికి పోతున్నది? ముఖ్యమంత్రి కేసీఆర్ ఏమి చేస్తున్నారు? మహిళలను టీఆర్‌ఎస్ ప్రభుత్వం 'సెకండ్ గ్రేడ్ సిటిజన్స్'గా చుస్తూ వారిని ఓటు బ్యాంకుగా మాత్రమే పరిగణిస్తున్నది. దీనిపై ట్వీటర్ మంత్రి కేటీఆర్ స్పందించాల్సిన అవసరం ఉంది. తెలంగాణ మహిళలకు ప్రతినిధిగా చెప్పుకునే కవిత రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న ఆఘాయిత్యాలపై ఎందుకు మాట్లాడటం లేదు?

### ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించండి

మహిళల విషయంలో రాష్ట్రంలో నెలకొని ఉన్న భయానక వాతావరణంపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఒక ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించాలి. అలాగే ఒక అత్యున్నత కమిటీని ఏర్పాటు చేయాలి. 2014 నుంచి 2022 వరకు రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై శ్వేత పత్రం విడుదల చేయాలి. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై గతంలో మహిళా కమిషన్‌ను, ఫోక్సో కేసులు పెరగడంలపై గవర్నర్‌ను కలిసి తెలుగుదేశం పార్టీ రిప్రజంటేషన్స్ ఇవ్వడం జరిగింది. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై ప్రభుత్వం యుద్ధ ప్రతిపదికన కఠిన చర్యలు తీసుకునేంత వరకు తెలుగుదేశం పార్టీ పోరాడుతునే ఉంటుందని తిరునగరి జ్యోత్స్న స్పష్టంచేశారు.

# టీచర్లంటే జగన్‌రెడ్డికి ఎందుకంత భయం?

- భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

చిత్తూరు, నవంబరు 30(చైతన్యరథం): ఉపాధ్యాయులంటే జగన్‌రెడ్డికి ఎందుకంత భయం అని పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి ప్రశ్నించారు. ఉపాధ్యాయులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడటం హేయమైన చర్యగా బుధవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులను మేటి పౌరులుగా తీర్చిదిద్దే ప్రభుత్వ ఉపాధ్యాయులను మద్యం షాపుల ముందు కాపలా పెట్టించిన విషయాన్ని గుర్తుచేశారు. లాఠీచార్జ్ చేయించారన్నారు. వైసీపీ సోషల్ మీడియాలోను గురువులను బూతులు తిట్టారని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉపాధ్యాయుల పాత్ర అత్యధికం, కీలకం అన్నారు. జగన్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చమని, హక్కుల కోసం పోరాడుతున్న టీచర్లపై కక్షసాధింపుకు దిగారని మండిపడ్డారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ టీచర్లు పాఠశాల వదిలి వెళ్లకూడదని ఆదేశాలు జారీ చేయడం సిగ్గుచేటన్నారు. ఉపాధ్యాయులు బోధనలోనే ఎక్కువ సమయం కేటాయించాలని ప్రభుత్వం కోరుకుంటుంటే మరి ముఖహాజరు, అనంతరం విద్యార్థుల హాజరు, బాత్‌రూమ్‌ల ఫొటోలు, మధ్యాహ్న భోజనం ఫొటోలు, నాడు-నేడు ఫొటోలు,గుడ్లు, చిక్కీల ఫొటోలు అంటూ టీచర్లపై పరిమితికి మించి యాప్‌ల భారం మోపారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం దృష్టిలో ఇవి కూడా బోధన కిందకే వస్తాయా అని అడిగారు.



భవిష్యత్‌లో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయ కుండా, మానవ వనరుల విభాగం కింద ఖర్చులు, నెల వారీ జీతాలు, ఇతర ఖర్చులు పెరగకూడదు అనే నిబంధనతో ప్రపంచ బ్యాంక్ నుంచి రూ.1857కోట్లు తీసుకునే కుట్రకు పాల్పడ్డారని మండిపడ్డారు. కరోనా సమయంలో దాదాపు 1500 మంది ఉపాధ్యా యులు చనిపోతే పట్టించుకోలేదని రామగోపాల్‌రెడ్డి తెలిపారు.

# వైసీపీ ఎమ్మెల్సీ పోతుల సునీత, దేవేందర్ రెడ్డిలపై క్రిమినల్ కేసు

**మంగళగిరి మేజిస్ట్రేట్ కోర్టులో దాఖలు చేసిన లోకేష్ సీనియర్ లాయర్ దొద్దాల కోటేశ్వరరావు**



అమరావతి, నవంబరు 30(చైతన్యరథం): వైసీపీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్, ఏపీ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ డిజిటల్ డైరెక్టర్ గుర్రంపాటి దేవేందర్‌రెడ్డి, వైసీపీ ఎమ్మెల్సీ పోతుల సునీతలపై తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, శాసనమండలి సభ్యులు నారా లోకేష్ మంగళగిరి మేజిస్ట్రేట్ కోర్టులో క్రిమినల్ కేసు దాఖలు చేశారు. దివంగత ఎన్టీఆర్ కుమార్తె కంఠమనేని ఉమామహేశ్వరి ఆత్మహత్య చేసుకున్న విషాద సందర్భంలో దేవేందర్‌రెడ్డి లోకేష్‌పై సామాజిక మాధ్యమాల్లో (ట్విట్టర్‌లో) దుష్ప్రచారం చేశారని సీనియర్ న్యాయవాది దొద్దాల కోటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమామహేశ్వరి మరణానికి జూబ్లీహిల్స్ రోడ్డు నెం.45 సర్వే నెం. 273, 274, 275, 276లలోని 5.73 ఎకరాల భూమి వివాదమే కారణం అని అనుచిత రాతలు దేవేందర్‌రెడ్డి రాసినట్లు వివరించారు. అసలు ఆ సర్వే నంబర్లే ఫేక్ అని తేలడంతో మరో కట్టుకథ అల్లి హెరిటేజ్‌లో రూ.500కోట్ల పెట్టుబడులు పెట్టిన ఉమామహేశ్వరిని మోసం చేయడంతో ఆమె ఆత్మహత్య చేసుకుందని తప్పుడు రాతలు రాసి పరువునష్టం కలిగించడంతో క్రిమినల్ కేసు వేసినట్లు తెలిపారు. దీనికి సంబంధించి ఆధారాలను కోర్టుకు సమర్పించారు.

తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో సెప్టెంబరు 4న ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోతుల సునీత చంద్రబాబు నాయుడిని సారా చంద్రబాబు నాయుడని అని పిలవాలన్నట్లు తెలిపారు. వీరు పైకి హెరిటేజ్ సంస్థ ద్వారా వ్యాపారం చేస్తున్నామని చెబుతూ సారా పరిశ్రమ నడుపుతున్నారని వ్యాఖ్యానించారన్నారు. బి3 అంటే భువనేశ్వరి, బ్రాహ్మణి, బాబు అని, వీరు రాష్ట్రంలో సారా ఏరులై పారించి కోట్లు గడించారని తప్పుడు వ్యాఖ్యలు చేసినట్లు తెలిపారు. భువనేశ్వరి, బ్రాహ్మణి తాగి కొట్టుకున్నారని వార్తల్లో వచ్చిందన్నారు. పప్పు నాయుడు లోకేష్‌కి మగువ,మందు లేనిదే నిద్ర పట్టదని, చంద్రబాబు నాయుడు, లోకేష్‌లకు మందు తాగనిదే మాట పెగలదని అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు వివరించారు. మీడియా ముందు ఏం మాట్లాడాలన్నా మందుతాగి వచ్చేవాళ్లుఅంటూ చేసిన వ్యాఖ్యలపై నారా లోకేష్ మంగళగిరి కోర్టులో క్రిమినల్ కేసు దాఖలు చేసినట్లు తెలిపారు. ఇందుకు సాక్ష్యాలుగా మీడియా సమావేశంకు సంబంధించిన వీడియో క్లిప్పింగ్స్, సాక్షి పత్రికల్లో ప్రచురితమైన కథ నాలు జత చేసి కోర్టుకు సమర్పించారు. సమాజంలో గౌరవప్రదంగా జీవిస్తున్న లోకేష్, ఆయన కుటుంబ సభ్యులపై చేసిన ఆరోపణలుపూర్తిగా అవాస్తవమని,తప్పుడు ఆరోపణలతో లోకేష్ కుటుంబ సభ్యుల పరువు, ప్రతిష్ఠలకు భంగం కలిగేలా వ్యాఖ్యలు చేశారని దొద్దాల కోటేశ్వరరావు తెలిపారు. ఐపీసీ సెక్షన్ 499, 500ల ప్రకారం గుర్రంపాటి దేవేందర్‌రెడ్డి,పోతుల సునీతలపై వెంటనే చర్యలు తీసుకోవాలని లోకేష్ కోర్టును కోరారు.

# భావితరాల కోసం చంద్రబాబును అధికారంలోకి తేవాలి!

**◆ జెడ్డా ఆత్మీయ సదస్సులో బుచ్చిరాంప్రసాద్**

**◆ జగన్ పాలనలో రాష్ట్రం 20ఏళ్లు వెనక్కి: రావి రాధాకృష్ణ**



జెడ్డా (సౌదీఅరేబియా): భావితరాల కోసం చంద్రబాబునాయుడును తిరిగి ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఉందని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.బుచ్చిరాంప్రసాద్ పేర్కొన్నారు. జెడ్డాలో ఎన్ఆర్ఐ టిడిపి సౌదీ అరేబియా శాఖ మీట్ అండ్ గ్రీట్ పేరిట నిర్వహించిన ఆత్మీయసమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బుచ్చిరాంప్రసాద్ మాట్లాడుతూ గతంలో చంద్రబాబు నాయుడు హైటెక్ సిటీ, సైబరాబాద్ నిర్మించడం వల్ల నేడు లక్షలాదిమంది యువకులు దేశ,విదేశాల్లో ఉపాధి పొందుతున్నారని తెలిపారు. టిడిపి హయాంలో విద్యాదీవెన పథకం ద్వారా లక్షలాదిమంది లబ్ధిపొందారని చెప్పారు. లోకేష్ నేతృత్వం కేంద్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఎంపవర్‌మెంట్ సెంటర్ ద్వారా ప్రతిపక్షంలో ఉండి కూడా యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారని చెప్పారు. టీచర్లను యుఎస్, ఎంబిఎం గ్రాడ్యుయేట్ యూరప్ పంపుతున్నట్లు బుచ్చిరాంప్రసాద్ పేర్కొన్నారు.

ఎన్ఆర్ఐ టిడిపి గల్ఫ్ విభాగం అధ్యక్షుడు రావి రాధాకృష్ణ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో నడవాలంటే చంద్రబాబును తిరిగి సిఎంగా చేయాలని అన్నారు. టిడిపి హయాంలో ఎపి ఎన్ఆర్టీ ద్వారా సర్వీసెస్ అందించిన విధానం, అమరావతి రాజధానికోసం రూపొందించిన ప్రణాళికలు, పైసా ఖర్చులేకుండా 35వేల ఎకరాలు సేకరించిన విధానాన్ని వివరించారు. చంద్రబాబునాయుడు 2019లో ముఖ్యమంత్రి అయి ఉంటే అమరావతి అద్భుత నగరంగా రూపుదిద్దుకుని ఎంతోమందికి అవకాశం కలిగేది. అర్థంతరంగా నిలిపివేయడంవల్ల ఎపి 20 ఏళ్లు వెనక్కి వెళ్లింది. భావితరాల కోసం చంద్ర బాబు నాయుడును, తెలుగుదేశంపార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావాలన్నారు. ప్రస్తుతం సభ్యత్వ నమోదు కీలకమైంది... ఇందుకు ఎన్ఆర్ఐ టిడిపి నేతలు చొరవచూపాలి. టిడిపి ప్రభుత్వం వస్తే ఎటువంటి ప్రయోజనాలు పొంధుతారో ప్రవాసులను చైతన్యవంతులను చేయాలన్నారు. లోకేష్ పాదయాత్రలో ప్రవాసభారతీయుల కుటుంబాలు పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. జెద్దాలో ఒక రాజకీయ వేదికపై ఈ విధంగా సమావేశం కావడం ఇదే ప్రథమమని అన్నారు. సౌదీఅరేబియా జెడ్డాలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో కె.బుచ్చిరాంప్రసాద్ ఆత్మీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సౌదీ అరేబియా ఎన్ఆర్ఐ టిడిపి అధ్యక్షుడు ఖాలిద్ సైపుల్లా, నాయకులు రామకృష్ణ, వెంకట్, శ్రీనివాస్, రజని, శ్రీహరి, దుర్గాభవానీ, తౌఫాక్, శరథ, సురేష్, రామారావు, అత్తార్, సిరాజ్, సమీనుల్లా షేక్, నస్రత్ సిద్ధిఖ్ షేక్, సయ్యద్ ఇంతియాజ్ భాష తదితరులు పాల్గొన్నారు.





# జాతీయం
NATIONAL NEWS

## పంజాబ్ సీఎం నివాసం వద్ద వ్యవసాయ కూలీల నిరసన

### పోలీసుల లాఠీచార్జ్



చండీగఢ్, నవంబరు 30: పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ సొంత ఊరు సంగ్రూర్‌లోని నివాసం వద్ద వ్యవసాయ కూలీలు బుధవారం భారీస్థాయిలో చేపట్టిన శాంతియుతంగా నిరసన ప్రదర్శన ఉద్రిక్తతలకు దారితీసింది. సీఎం ఇంటివైపు దూసుకొస్తుండగా కూలీలపై పోలీసులు లాఠీచార్జ్ చేసి చెదరగొట్టారు. పలువురిని నిర్బంధించారు. ఎనిమిది కార్మిక సంఘాలు కలిసి సంయుక్త ఫ్రంట్ సంఝా మజ్దూర్ మోర్చాగా ఏర్పడి వందలాది మంది వ్యవసాయ కూలీలు సంగ్రూర్‌లోని పాటియాలా,బటిండా రహదారి సమీపంలో నిరసనకు దిగారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం కింద కనీస రోజువారీ వేతనాన్ని రూ.700కు పెంచాలని, దళితుల కోసం ప్లాట్ల పథకాన్ని అమలు చేయాలని, ఉమ్మడి పంచాయితీ భూమిలో మూడో భాగాన్ని తమ సమాజానికి లీజుకు కేటాయించాలని వ్యవసాయ కూలీలు డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలు మధ్యాహ్నం 3 గంటల సమయంలో సీఎం నివాసం వైపు కవాతు నిర్వహించారు. దీంతో పోలీసులు లాఠీచార్జ్‌చేసి వారిని చెదరగొట్టారు. తమతో సమావేశానికి తొలుత అంగీకరించిన సీఎం భగవంత్ మాన్ ఆ తర్వాత నిరాకరించారని, దీంతో తాము నిరసనకు దిగినట్లు జమీన్ ప్రాప్తి సంఘర్ష్ కమిటీ అధ్యక్షుడు ముఖేష్ మాలౌద్ తెలిపారు.

ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కు చెందిన సీఎం భగవంత్ మాన్ ఆ సమయంలో గుజరాత్ శాసనసభ ఎన్నికల ప్రచారంలో ఉన్నారు. ఈ నేపథ్యంలో తమ పోటీని తట్టుకోలేని బీజేపీ, దళిత వర్గానికి చెందిన వ్యవసాయ కూలీలను రెచ్చగొడుతోందని ఆప్ నేతలు ఆరోపించారు. రైతులపై పోలీసు చర్యను శిరోమణి అకాలీ దళ్ నేత మహేషిందర్ సింగ్ గ్రేవాల్ ఖండించారు. లాఠీచార్జి దురదష్టకరమని, ఆప్ వంచనకు ఇది అద్దంపడుతోందని అన్నారు.


## వైద్య విద్యార్థినులకు రాత్రి కర్ఫ్యూ

### కేరళ హైకోర్టు ఆగ్రహం

కొచ్చి, నవంబరు 30: కేరళలోని కొజికోడ్ వైద్య కళాశాల విద్యార్థినుల హాస్టల్‌లో కఠినమైన ఆంక్షలను విధించడాన్ని ఆ రాష్ట్ర హైకోర్టు తప్పుబట్టింది. రోజూ రాత్రి 9.30 గంటలలోగా హాస్టల్‌కు చేరుకోవాలని ఎంబీబీఎస్ విద్యార్థినులను ఆదేశించడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. వారికి రక్షణ కల్పిస్తున్నామనే ముసుగులో పితృస్వామ్యాన్ని అమలు చేస్తున్నారని పేర్కొంది. పితృస్వామ్యం ఏ రూపంలో ఉన్నా, దానిని తిరస్కరించవలసిందేనని తెలిపింది. కొజికోడ్ వైద్య కళాశాల ఎంబీబీఎస్‌విద్యార్థినులు దాఖలుచేసిన పిటిషన్‌పై విచారణసందర్భంగా కోర్టుఈవ్యాఖ్యలు చేసింది. విద్యార్థులకు ఇటువంటి ఆంక్షలు లేవని పిటి షనర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్ళారు. 2019లో కేరళ ప్రభుత్వం జారీ చేసిన జీవోలో పేర్కొన్న ఓ నిబంధన ప్రకారం,ఉన్నత విద్యా కళాశాలల్లో చదివే విద్యార్థినులు రాత్రి 9.30 గంటల తర్వాత హాస్టల్‌లోకి రావడం,బయటకు వెళ్ళడం చేయ కూడదు. ఈ నిబంధనను విద్యార్థినిలు సవాల్ చేశారు.

## మాతృభాషలోనే సాంకేతిక, వైద్య, న్యాయ శాస్త్ర విద్య

### రాష్ట్రాలను కోరిన కేంద్ర మంత్రి అమిత్ షా



న్యూఢిల్లీ, నవంబరు 30 : సాంకేతిక, వైద్య, న్యాయ శాస్త్ర విద్యా బోధన హిందీ లేదా ప్రాంతీయ భాషల్లో జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా కోరారు. అమిత్ షా ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఇలా బోధించడం వల్ల ఆంగ్లం మాట్లాడలేని విద్యార్థుల ప్రతిభాపాటవాలను మనం ఉపయో గించుకోవడానికి వీలవుతుందని చెప్పారు. ఈ మూడు రంగాల్లోని పాఠాలను ప్రాంతీయ భాషల్లోకి సరైనవిధంగా అనువదించడానికి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు తమ మాతృభాషలో చదువుకుంటే ఆలోచనా విధానాన్ని సులభంగా అభివృద్ధి చేసుకోగలుగుతారన్నారు. పరిశోధన, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం కోసం ఈ విధానం మంచిదని చెప్పారు.

## ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో మాగుంట, కవిత పేర్లు

### 170 సెల్ ఫోన్లను ధ్వంసం చేసిన 36 మంది





న్యూఢిల్లీ, నవంబరు 30: ఢిల్లీ లిక్కర్ స్కామ్? రిమాండ్ రిపోర్టులో వైసీసీ ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు పేర్కొన్నారు. ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడి యా సన్నిహితుడు, బడ్డీ రిటైల్ డైరెక్టర్ అమిత్ అరోరా ఈ కుంభకోణానికి సంబంధించిన కొన్ని వివరాలను వెల్లడించారు. అరోరా రిమాండ్ రిపోర్టులో కీలక విష యాలను ఈడీ అధికారులు బయటపెట్టారు. ఆమ్ ఆద్మీపార్టీ తరపున విజయ్‌నాయర్ వంద కోట్ల ముడు పులు తీసుకున్నట్లు చెప్పారు. విజయ్‌నాయర్‌కు సౌత్ గ్రూప్ నుంచి వంద కోట్లు అందాయని, సౌత్ గ్రూప్ లో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్సీ కవిత, అరబిందో ఫార్మాకు చెందిన శరత్‌రెడ్డి ఉన్నారని ఈడీ తెలిపింది. 32 పేజీల రిమాండ్ రిపోర్టులో కవిత పేరు మూడు సార్లు ప్రస్తావనకు వచ్చింది. విచారణ సందర్భంగా అమిత్ అరోరా ఇచ్చిన వాంగ్మూలంలో వీటిని ధ్రువీకరించారు.

36 మంది రూ.1.38 కోట్ల విలువైన తమ 170 ఫోన్లు ధ్వంసం చేశారని ఈడీ వివరించింది. వీటిలో కవిత రెండు నెంబర్లు, 10 మొబైల్ ఫోన్లు వాడినట్లు ఈడీ వెల్లడించింది. కవిత వాడిన 10 ఫోన్ల ఆధారాలు దొరకకుండా ధ్వంసం చేశారని పేర్కొంది. కవిత ధ్వంసం చేసిన ఫోన్లు, వాటి ఐఎంఈఐ నెంబర్లు, ఫోన్లు మార్చిన తేదీలను రిమాండ్ రిపోర్టులో ఈడీ స్పష్టంగా తెలిపింది.

ఫోన్లు మార్చినవారిలో శరత్‌రెడ్డి, బుచ్చిబాబు, అభిషేక్ బోయినపల్లి, సృజన్‌రెడ్డి ఉన్నారని పేర్కొంది. సృజన్‌రెడ్డి 3, అభిషేక్ బోయినపల్లి 5, బుచ్చిబాబు 6, శరత్ చంద్రారెడ్డి 9 ఫోన్లు మార్చినట్లు ఈడీ స్పష్టం చేసింది. 2021 సెప్టెంబరు 1న ఒకే రోజు ఎమ్మెల్సీ కవిత, బోయినపల్లి అభిషేక్‌రావు, సీఏ బుచ్చిబాబు ఫోన్లు మార్చినట్లు పేర్కొంది. గురుగ్రామ్ కు చెందిన అమిత్ అరోరా బడ్డీ రిటైల్ కంపెనీ డైరెక్ట ర్‌గా ఉన్నారు. ఢిల్లీ మద్యం పాలసీ రూపకల్పనలో ఆయన కీలకంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది.






# ఐసిస్ చీఫ్ అల్-హసన్ ఖురేషి హతం

ఇస్లామాబాద్: ఇస్లామిక్ స్టేట్ (ఐసిస్) గ్రూప్ చీఫ్ అబూ అల్-హసన్ అల్-హషిమీ ఖురేషి హతమైనట్లు ఐసిస్ ప్రకటించింది. ఈ మేరకు బుధవారం ఒక ఆడియో సందేశాన్ని విడుదల చేసింది. అబు అల్-హసన్ స్థానంలో ఐఎస్ కొత్త చీఫ్ గా అబూ అల్-హుస్సేన్ అల్ హుస్సేనీని నియమించినట్లు పేర్కొంది. ఇదిలావుండగా ఐసిస్ విడుదల చేసిన ఆడియోలో మాట్లాడింది కొత్త చీఫ్ అబూ అల్ హుస్సేన్ అని అంతర్జాతీయ మీడియా సంస్థలు పేర్కొన్నాయి. ఇరాన్ లో శత్రువులతో జరిగిన యుద్ధంలో అల్-హసన్ చనిపోయినట్లు పేర్కొన్నారు. అయితే ఆయన ఎప్పుడు మరణించారన్న వివరాలను మాత్రం వెల్లడించలేదు. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం అత్మే పట్టణంలో ఐసిస్ చీఫ్ . అబు ఇబ్రహీం అల్-హషిమీ అల్-ఖురాషిని అమెరికా భద్రతాదళాలు వీరోచితంగా మట్టుపెట్టినట్లు వైట్ హౌస్ వర్గాలు వెల్లడించాయి. గురువారం కొబాని నుంచి హెలికాప్టర్ ద్వారా అత్మే పట్టణానికి చేరుకున్న అమెరికా బలగాలు.. అల్-ఖురాషి నివసిస్తున్న ప్రాంతానికి చేరుకున్నాయి.. అనంతరం అల్-ఖురాషి నివసిస్తున్న ఇంటిని అమెరికా బలగాలు చుట్టుముట్టేందుకు వస్తుండగా.. వారిని గమనించిన అల్-ఖురాషి.. తనతో సహా, ఇంటిలో ఉన్న కుటుంబ సభ్యులతో పాటు ఇంటిని బాంబు పెట్టి పేల్చివేశాడు. ఈఘటనలో రెండంతస్తుల భవనం కూలిపోగా.. అల్-ఖురాషి అతని ముగ్గురు పిల్లలు, భార్య అక్కడికక్కడే మృతి చెందారని అమెరికా దళాలు తెలిపాయి. ఐసిస్ ముఖ్య నాయకుడైన "అబు ఇబ్రహీం అల్-హషిమీ అల్-ఖురాషి" మరణంతో ఐసిస్ ఉగ్రవాద సంస్థకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. 2019లోనే ఐసిస్ చీఫ్ అబూ బకర్ అల్-బగ్దాదీ ఇదే తరహాలో ఇల్లు పేల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

## చైనా మాజీ అధ్యక్షుడు

# జియాంగ్ జెమిన్ కన్నుమూత



బీజింగ్: చైనా మాజీ అధ్యక్షుడు జియాంగ్ జెమిన్ బుధవారం మరణించారు. ఆయన వయసు 96 సంవత్సరాలు. జియాంగ్ జెమిన్.. చైనాలో హింసాత్మక తియానాన్మెన్ స్వేర్ నిరసనల అనంతరం 1993లో అధ్యక్ష పదవి చేపట్టారు. దాదాపు 20 ఏళ్ల పాటు ఆ పదవిలో కొనసాగారు. చైనాను అంతర్జాతీయంగా బలమైన ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దటంలో కీలక పాత్ర పోషించారు. ఆయన బుధవారం మధ్యాహ్నం షాంఘై నగరంలో కన్నుమూసినట్లు ప్రభుత్వ మీడియా సంస్థ షిన్‌హువా తెలిపింది.

ఇటీవలి శతాబ్దాల చైనా చరిత్రలో అత్యంత ప్రముఖుల్లో ఒకరు జియాంగ్ జెమిన్. చైనా ఆర్థిక వ్యవస్థ భారీ స్థాయిలో తలుపులు తెరిచి విదేశీ పెట్టుబడులకు ఆహ్వానం పలికిన కాలంలో, చైనా అత్యంత వేగవంతమైన వృద్ధిని సాధించిన కాలంలో ఆయన దేశాధ్యక్షుడిగా ఉన్నారు.జియాంగ్ జెమిన్ 1993లో చైనా అధ్యక్షుడయ్యారు. దాదాపు ఒకటిన్నర శతాబ్దం పాటు బ్రిటిష్ ఆధీనంలో ఉన్న హాంగ్ కాంగ్‌ను 1997లో చైనాకు తిరిగి అప్పగించటాన్ని జియాంగ్ జెమిన్ శాంతియుతంగా కొనసాగేలా చూశారు.

అయితే.. 1999లో ఫాలున్ గాంగ్ మతస్తుల మీద బలప్రయోగంతో విరుచుకుపడి విమర్శలపాలయ్యారు. 1989లో బీజింగ్‌లోని తియానాన్మెన్ స్వేర్ లో పెద్ద ఎత్తున చెలరేగిన నిరసనలను చైనా హింసాత్మకంగా అణచివేసింది. ఆఘటనతో అంతర్జాతీయంగా చైనా వెలివేతకు గురైన సమయంలో జియాంగ్ జెమిన్ అధికారంలోకి వచ్చారు.తియానాన్మెన్ స్వేర్ నిరసనలు, హింసాత్మక అణచివేత ఘటనతో చైనా కమ్యూనిస్టు పార్టీ అగ్రస్థాయిలో పిడివాద ప్రగతి వ్యతిరేకులకు, సంస్కరణవాదులకు మధ్య అధికారం కోసం సంఘర్షణ సాగింది.ఆ క్రమంలో అప్పటివరకూ కష్టపడి పనిచేసే అధికారిగా గుర్తింపు పొందిన జియాంగ్ జెమిన్ దేశానికి అధ్యక్షుడయ్యారు. పిడివాదులు, ఉదారవాదుల మధ్య సయోధ్య సాధిస్తారని, ఇరువర్గాలను ఐక్యం చేస్తారనే ఉద్దేశంతో మధ్యేమార్గంగా ఆయనను ఎంపిక చేశారు.

# భారత్-చైనా సంబంధాల్లో జోక్యం చేసుకోవద్దు



## అమెరికాకు డ్రాగన్ హెచ్చరిక

బీజింగ్: చైనా-అమెరికా మధ్య మరోసారి ఉద్రిక్త వాతావరణం ఏర్పడుతున్నట్లు కనిపిస్తోంది. భారత్‌తో తమ సంబంధాల్లో జోక్యం చేసుకోవద్దని అమెరికాకు చైనా వార్నింగ్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో సరిహద్దు వివాదంలో జోక్యం చేసుకోవద్దని అమెరికా అధికారులను చైనా హెచ్చరించినట్లు కాంగ్రెస్‌లో పెంటగాన్ సమర్పించిన నివేదికలో ఈ సమాచారాన్ని వెల్లడించింది. భారత్, చైనా మధ్య వాస్తవాధీన రేఖ వెంబడి కొనసాతుగున్న ప్రతిష్టంభన తీవ్రతను తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నామని పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా (పీఆర్సీ) అధికారులు చెప్పినట్లు ఈ నివేదికలో వెల్లడించారు. అమెరికా జోక్యం తనకు నచ్చకపోవడానికి ఇదే కారణం. సరిహద్దులో సుస్థిరతను నెలకొల్పడం, ప్రతిష్టంభన కారణంగా భారత్‌తో ఉన్న ద్వైపాక్షిక సంబంధాలతో ఇతర ప్రాంతాలకు నష్టం జరగకుండా చూడాలన్నది చైనా ఉద్దేశని నివేదికలో పేర్కొన్నారు. మే 2020లో తూర్పు లడఖ్‌లోకి చైనా సైన్యం చొచ్చుకువచ్చిన విషయం తెలిసిందే. చైనా దాడులకు భారత్ దీటుగానే బదులిచ్చింది. దీంతో అప్పటి నుంచి చైనా-భారత్ మధ్య ప్రతిష్టంభన కొనసాగుతోంది. ఈ ఉద్రిక్త పరిస్థితులను పరిష్కరించేందుకు రెండు దేశాల కార్ప్స్ కమాండర్ స్థాయి అధికారులు 16 సార్లు చర్చలు జరిపినా కొలిక్కిరాలేదు.

# టిడ్కో ఇళ్లను ఎప్పుడు అప్పగిస్తారు?

టిడ్కో ఇళ్లను ఎప్పుడు అప్పగిస్తారు?
మూడున్నరేళ్ళుగా ఈ దాగుడుమూతలు ఎందుకు?
జి ప్లస్ త్రీ ఇళ్లకు, జగనన్న కాలనీకి పోలికా ?
రుణాల పేరిట బ్యాంకులు వేధించడం సరికాదు
కందుకూరు ఇన్ చార్జి ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు (చైతన్యరథం), నవంబర్ 30: కందుకూరులో పట్టణంలోని చెరువు ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను కందుకూరు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, ఇతర నాయకులు బుధవారం సాయంత్రం పరిశీలించారు. అక్కడే లబ్దిదారులతోనూ మాట్లాడి వారి బాధలు విన్నారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ సొంత గూడు లేని నిరుపేదల కోసం అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ముందు చూపుతో కందుకూరుకు 1408 టిడ్కో ఇళ్లను మంజూరు చేశారని అన్నారు. దాదాపు పాతిక ఎకరాల్లో అన్ని వసతులతో జి ప్లస్ త్రీ మోడల్ లో ఇళ్లు నిర్మించారని, వైసిపి ప్రభుత్వం వచ్చేనాటికే 90 శాతం పనులు కూడా పూర్తయ్యాయని అన్నారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కావాలనే లబ్దిదారులకు ఇవ్వకుండా నిలిపివేసిందని విమర్శించారు. కేవలం 10 శాతం పనులు పూర్తి చేయడానికి కూడా ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవా అని నాగేశ్వరరావు ప్రశ్నించారు. ఇళ్ల నిర్మాణం పూర్తయితే తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు నాయుడుకు మంచి పేరు వస్తుందన్న ఉద్దేశంతోనే జగన్ కుట్రపన్నారని విమర్శించారు. అలాగే మరో 360 మంది లబ్ధిదారుల కోసం రెండో ఫేస్ పనులు మొదలుకాగా, వాటిని కూడా వైసిపి ప్రభుత్వం ఆపేసిందని చెప్పారు. లబ్ధిదారులు ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేకుండా ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించేలా చంద్రబాబు నాయుడు గతంలో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అదే హామీ ఇచ్చిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన మాట తప్పాడని విమర్శించారు. టిడ్కో ఇళ్ళ నిర్మాణం అన్ని వసతులతో, మంచి నాణ్యతతో నిర్మించారని, లబ్ధిదారులు కూడా నిర్మాణం పట్ల పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. జగనన్న కాలనీల పేరుతో ఇప్పుడు నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణం నాసిరకంగా జరుగుతుంటే, లబ్ధిదారులు గుండెలు బాదుకుంటున్నారని అన్నారు. ఈ మూడున్నర సంవత్సరాల నుంచి లబ్ధిదారులు నెలకు 4 నుంచి 6 వేల రూపాయల వరకు అద్దెలు చెల్లిస్తూ బాడుగ ఇళ్లలో ఉంటున్నారని అన్నారు. మరోవైపు గతంలో ఎంపిక చేసిన లబ్ధిదారుల పేర్లను మార్చి వేరే వారి పేర్లు చేర్చేందుకు వైసిపి నేతలు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరిగితే దానిపై విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేస్తామని నాగేశ్వరరావు హెచ్చరించారు. ఈ సందర్భంగా తాము నెలనెలా అద్దెలు చెల్లించలేకపోతున్నామంటూ పలువురు లబ్ధిదారులు నాగేశ్వరరావు ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లు తమకు అప్పగించకపోయినా, రుణాల పేరుతో బ్యాంక్ అధికారులు ఒత్తిడి చేస్తున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ మహిళా కమిటీ అధికార ప్రతినిధి బత్తిన ఆదెమ్మ, పట్టణ మహిళా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లక్ష్మీ రాజ్యం, కల్లూరి శైలజ, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు, క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పులి నాగరాజు, తెలుగు అధ్యక్షుడు సవిడి బోయిన వెంకటకృష్ణ, బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు, బీసీ సాధికార సమితి నెల్లూరు పార్లమెంట్ కన్వీనర్ పసుపులేటి శ్రీనివాసులు, నియోజకవర్గ ఐటీడీపీ కోఆర్డినేటర్ షేక్ మున్నా, పార్టీ నాయకులు వడ్డేళ్ల రవిచంద్ర, ముప్పవరపు వేణు, చుండూరు శ్రీను, కోటపూరి శ్రీను, షేక్ ఫిరోజ్, యర్రా మునలయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కోటంరెడ్డికి ఇంటూరి పరామర్శ

నెల్లూరు (చైతన్యరథం), నవంబర్ 30: ఇటీవల ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ నెల్లూరు నియోజకవర్గ ఇంఛార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని కందుకూరు నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, కావలి నియోజకవర్గ ఇంచార్జ్ మాలె పాటి సుబ్బానాయుడు, గుడ్లూరు మండల టీడీపీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు,కల్లూరి వెంకటేశ్వర్లు పరామర్శించారు. కోటంరెడ్డి త్వరగా కోలు కోవాలని ఆకాంక్షించారు. అరాచకశక్తులపై పోరాటంలో తాము అండగా నిలబడతామని కోటంరెడ్డికి సంఘీభావం తెలిపారు.





## నెల్లిమర్లలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి!

నెల్లిమర్ల (చైతన్యరథం), నవంబర్ 30: తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచన మేరకు నెల్లిమర్ల నియోజకవర్గం రెల్లివలస గ్రామంలో ఇన్ చార్జి ఇంచార్జ్ పతివాడ నరాయణస్వామినాయుడు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమంలో కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### మదనపల్లి నియోజకవర్గానికి

# ఏం చేశారని పర్యటనకు వస్తున్నారు?

**తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు**

మదనపల్లి, నవంబర్ 30, (చైతన్యరథం): మదనపల్లిలో సీఎం జగన్‌రెడ్డి పర్యటనను నిరసిస్తూ బుధవారం తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. మదనపల్లి నియోజకవర్గానికి ఏం సాధించారని పర్యటనకు వస్తున్నావని ప్రశ్నించారు.

విద్యాదీవెన పేరుతో నీ సాక్షి పత్రికకు దోచిపెట్టడం తప్ప విద్యార్థులకు ప్రయోజనమేంటన్నారు. చంద్రబాబునాయుడు 16 లక్షల మందికి ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇస్తే వైసీపీ ప్రభుత్వం దాన్ని 11 లక్షలకు తగ్గించిందన్నారు. మదనపల్లిలో 30వేల మంది చేనేత కార్మికులు వుంటే నేతన్ననేస్తం కేవలం 3వేల మందికి మాత్రమే ఇచ్చారన్నారు. అన్ని అర్హతలున్న మదన పల్లిని జిల్లా చేయకుండా ప్రజలను ద్రోహం చేశారని దుయ్యబట్టారు. మదనపల్లి టౌన్ బ్యాంక్ వద్ద గో బ్యాక్ సీఎం అంటూ నిరసనకు దిగారు. వెంటనే ఆయనను పోలీసులు అరెస్ట్‌చేసి మదనపల్లి 2టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

### 'ఇదేం ఖర్మ .. మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని

# ప్రతీ కార్యకర్త విజయవంతం చేయాలి



**మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య**

నందిగామ, నవంబర్ 30, (చైతన్యరథం) 'ఇదేం ఖర్మ .. మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని ప్రతీ కార్యకర్త విజయవంతం చేయాలని మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పిలుపునిచ్చారు. బుధవారం ఆమె తన కార్యాలయంలో ఇదేం ఖర్మ... మన రాష్ట్రానికి ప్రచార (పోస్టర్) గోడపత్రికను పార్టీ నేతలతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓట్లు వేసిన ప్రజలు తమకు ఇదేం ఖర్మ అని భావిస్తున్నారన్నారు. ఈ ఉద్దేశ్యంతోనే అధినేత చంద్రబాబు ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నాయకులంతా కృషి చేయాలన్నారు. జగన్ పాలనతో నష్టపోయిన వారికి అండగా ఉండేందుకే చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్నారన్నారు. వైసీపీ నేతలు భూకబ్జాలు, హత్యలకు పాల్పడుతున్నారని గుర్తుచేశారు. సామాన్య ప్రజల ఆస్తులకు రక్షణ లేదన్నారు. న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులను జగన్ గౌరవించకుండా నియంతలా వ్యవహరిస్తున్నారన్నారు. వైసీపీ సర్కార్ ఆగడాలు ఒకవైపు ప్రజలకు వివరిస్తూనే మరోవైపు ప్రజలను చైతన్యపర్చడం ఇదేం ఖర్మరా మన రాష్ట్రానికి ముఖ్య ఉద్దేశమన్నారు. జనం కష్టాలు వారి నోటీ నుంచి వినడమేగాక.. వారికి భరోసా కల్పించేలా 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం రూపొందించబడిందన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగం మహిళలపై పెరిగిన అఘాయిత్యాలు, అత్యాచారాలు క్షీణించిన శాంతి భద్రతలు, ధరల పెరుగుదల, మద్యం,మత్తు పదార్థాల వాడకం, అన్నదాతల సమస్యలపై వివరాలు సేకరించడం జరుగుతుంద న్నారు. ఇందుకోసం ఇంటింటికి వెళ్లి ప్రత్యేకంగా సిద్ధం చేసిన కిట్లను పంపిణీ చేస్తామని, ప్రతికిట్‌లో వివిధ ప్రశ్నలతో రూపొందించిన పత్రం, ఒక క్యాలెండర్ ఉంటాయని ప్రతి కుటుంబంతో పత్రాన్ని నింపించి దాన్ని ఫోటో తీసి వాట్సఅప్ ద్వారా కేంద్ర కార్యాలయానికి పంపనున్నట్లు వివరించారు. అన్నింటిని క్రోడీకరించి ఒక నివేదిక సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రజల ఈ దుస్థితికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ అసమర్థత అవినీతి అరాచక పాలనే కారణమని ప్రజలు గుర్తించేలా చేస్తామని మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య తెలిపారు.

# 'జగన్ హటావో బుర్కా బచావో' కు వెళ్తున్నవారిని ముందస్తు అరెస్టులు



జగ్గయ్యపేట, నవంబర్ 30, (చైతన్యరథం): జగ్గయ్యపేట నియోజకవర్గ టీడీపీ మైనార్టీ అధ్యక్షులు షేక్ సత్తార్, విజయవాడ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ మైనార్టీ కార్యదర్శి షేక్ మదార్‌లను బుధవారం అరెస్టు చేశారు. ఇటీవల నరసాపురంలో సీఎం జగన్ మోహన్‌రెడ్డి బహిరంగ సభలో ముస్లిం మహిళలను బురా? తొలగించి సభకు అనుమతించారు. దీనికి నిరసనగా తెలుగుదేశంపార్టీ నిరసన కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా కలెక్టర్ మెమొరండం అందజేసే కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు జగ్గయ్యపేట నుండి జగ్గయ్య పేట నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు షేక్ సత్తార్‌గారు, విజయవాడ పార్లమెంటు తెలుగుదేశంపార్టీ మైనార్టీ కార్యదర్శి షేక్ మదార్‌లు వెళ్తుండగా ముందస్తుగా వారిని జగ్గయ్యపేట పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న తెలుగు దేశంపార్టీ యువ నాయకులు శ్రీరాం చిన్నబాబు స్టేష న్‌కి వెళ్లి వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వ ర్లు, వార్డు కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, పేరం సైదేశ్వరరావు, ఇర్రి నరసింహారావు, కర్ల జోజి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ దుర్మార్గ పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందాం

**నరసరావుపేట టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవిందబాబు**



నరసరావుపేట, నవంబర్ 30, (చైతన్యరథం): వైసీపీ దుర్మార్గపు పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడు కోవలసిన సమయం ఆసన్నమైందని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డా.చదలవాడ అరవిం దబాబు పేర్కొన్నారు. బుధవారం స్థానిక టీడీపీ కార్యా లయంలో నిర్వహించిన కార్యక్రమంలోఆయన మాట్లా డుతూ శాసనసభలో టీడీపీఅధినేత చంద్రబాబు చేసిన శపథాన్ని నెరవేర్చి ఆయన్ను ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా కమిటీలు పనిచేయాలని సూచించారు. 'ఇదే మి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు, గ్రామ కమిటీలు, నియోజకవర్గస్థాయి నాయకులతో సమావేశాన్ని నిర్వ హించామన్నారు. డిసెంబరు 1నుంచి ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరినీ కలిసి 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని వివరించాలన్నారు. నరసరావుపేటలో టీడీపీ క్లస్టర్ ఇన్ ఛార్జులతో కలిసి 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' పోస్టర్ ను ఆవిష్కరించారు. జగన్ ప్రభుత్వ వైఫల్యాలను, అరాచకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్రకార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్, పట్టణపార్టీ అధ్యక్షులు కడియాల రమేష్, నరసరావు పేట మండలపార్టీ అధ్యక్షులు బండారుపల్లి విశ్వేశ్వర రావు, రొంపిచర్ల మండలపార్టీ అధ్యక్షులు వెన్న బాల కోటిరెడ్డి, రాష్ట్ర తెలుగురైతు నాయకులు గొట్టిపాటి జనార్ధన్‌బాబు, కడియం కోటి సుబ్బారావు, రాష్ట్ర మైనార్టీ నాయకులు మన్నన్ షరీఫ్, మీరావలి, మాబు, బడే బాబు, కదం నాగజ్యోతి, వాసిరెడ్డి రవి, ఆలపాటి శ్రీనివాసరావు,దండ శివరామకృష్ణ, కావూరి శ్రీనివాస రావు, అబ్బూరి శ్రీనివాసరావు, కందిమల్ల వీరప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయి

**ప్రత్తిపాడు టీడీపీ ఇన్‌ఛార్జ్ వరపుల రాజా**



ప్రత్తిపాడు, నవంబర్ 30, (చైతన్యరథం): కాకినాడ జిల్లా ప్రత్తిపాడులోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో బుధవారం టీడీపీ నాయకులకు క్లస్టర్, యూని ట్, సెక్షన్ ఇంచార్జ్‌లతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు టీడీపీ ఇన్‌ఛార్జ్ వరపుల రాజా మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వస్తువుల ధరలు విపరీతంగా పెరగటంతో ప్రజలు రెండు పూటలా పౌష్టిక ఆహారం తినే పరిస్థితి లేదన్నారు. భవననిర్మాణ కార్మికులకు పనులు లేక ఇదేమి ఖర్మరా అం టున్నారని,పండించిన పంటకు గిట్టుబాటు ధరలేక రైతులు ఇదేమి ఖర్మరా అం టున్నారని,నిత్యావసర వస్తువుల ధరలు,గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగిపోవడం తో మహిళలు ఇదేమి ఖర్మరా అంటున్నారని, నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెం డర్ ఇస్తానని ఇవ్వకపోవడంతో ఇదేమి ఖర్మరా అంటున్నారని, రాష్ట్రంలో రోడ్లు అధ్వాన్నంగా తయారుకావడంతో వాహనదారులు ఇదేమి ఖర్మరా అంటు న్నారని అన్నారు.ఇదేమిఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నియోజక వర్గంలో త్వరలో ప్రారం భం చేయనున్న సందర్బంగా ఈరోజు పార్టీ వివిధ విభాగాల నాయకులు క్లస్టర్, యూనిట్, సెక్షన్ ఇంచార్జ్‌లతో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందన్నా రు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీలు, జిల్లా కమిటీలు, మండల కమిటీలు, గ్రామ కమిటీలు, క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ ఇంచార్జ్‌లు పాల్గొన్నారు.



## ఇందే ఖర్మ కార్యక్రమాన్ని

# జయప్రదం చేయాలి

**పెడన టీడీపీ ఇన్‌ఛార్జ్ కాగిత కృష్ణప్రసాద్**

పెడన, నవంబర్ 30, (చైతన్యరథం) : బుధవారం పెడన నియోజక వర్గం కృత్తివెన్ను మండల పార్టీ సమావేశం బంటుమిల్లి పార్టీ కార్యాలయం నందు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంపై ఇంఛార్జి శ్రీ కాగిత కృష్ణప్రసాద్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ డిసెంబర్ 2 వ తేదీన మన నియోజక వర్గంలో అన్ని గ్రామాలలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ప్రోగ్రామ్ ప్రారంభ మవుతుందన్నారు. మీకృత్తివెన్నూ మండలంలో మీనాయ కులు అందరూ కలసికట్టుగా పనిచేసి ఈ కార్యక్రమం ను జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఒడుగు తులసీరావు, గ్రామ సర్పంచ్‌లు బస్వాని బంగారాజు ,తీరుమాని పాండురంగారావు, నీలాజలం, పార్లమెంట్ నాయకులు కూనసాని చిన్నా,చేకూరి వెంకటరావు, మాటూరి భసవేస్వరారరావు, రాష్ట్ర నాయకులు, నేక్కంట్టి, విజయ భాస్కరరావు, జల్లా వెంకటేశ్వరలు, కూనాసాని శ్రీనివాసు, ప్రసాద్, ఆదినారాయణ, అబ్బులు, బ్రహ్మం, ఇర్ఫాన్, మీరా టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్టీరామారావు పేదల సంక్షేమానికి పాటుపడేవారు

### - ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

విజయవాడ, నవంబర్ 30 (చైతన్యరథం): ఎన్టీ రామారావు సినీరంగంలో ఉన్నా, రాజకీయ రంగంలో ఉన్నా పేదప్రజల సంక్షేమానికి పాటుపడ్డారని విజయ వాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పేర్కొన్నారు. అన్న నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా బుధవారం విజయవాడలోని ఆటోనగర్ నందలి జిల్లా పార్టీ కార్యాలయంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ మనిషి అవయవాల్లో అతిముఖ్యమైనవి నేత్రాలన్నారు.కావున పేదలకు నేత్ర పరీక్షల కోసం అందుబాటులో ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. వైసీపీ పాలనలో పేదల ఆరో గ్యాన్ని గాలికొదిలేశారని విమర్శించారు. రాష్ట్రంలో



ఆరోగ్యశ్రీ పథకం ఎక్కడా అమలుకావడం లేదన్నా రు.జగన్‌రెడ్డికి ప్రచార ఆర్భాటం తప్ప ప్రజలకు మేలు చేయాలన్న ఆలోచన ఏ కోశానలేదన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అన్నదానం**

ఎన్టీఆర్ శతజయంతిని పురస్కరిం చుకొని నేత్ర వైద్య శిబిరం వద్ద కేశినేని శివనాథ్ మొబైల్ అన్న క్యాంటిన్ ద్వారా ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమం లో గద్దె రామమోహన్ పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో డివిజన్‌పార్టీ అధ్యక్షులు గొల్లపూడి నాగేశ్వ రావు, కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, దేవినేని అప ర్ణ, ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి ఉషరాణి, చెన్ను పాటి గాంధీలతో పాటు పలువురు డివిజన్‌పార్టీ అధ్య క్షులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# టీడీపీ శ్రేణులకు 41 నోటీసులు

తిరుపతి, నవంబర్ 30, (చైతన్యరథం): తిరుపతిలోని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం 41 నోటీసులు అందుకున్నారు. నవంబర్ 2వ తేదీన అధికార పార్టీ నాయకులు పలువురు తెలుగుదేశం నాయకులపై అక్రమ కేసులు, ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టారు. నవంబర్ 10వ తేదీన హైకోర్టులో 41ఏ మంజూరు అయింది. ఆ తరువాత 41 నోటీసుకు సంబంధించి బుధవారం తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్లో వారు హాజరై డీఎస్పీ వద్ద కేసులో ఉన్న నాయకులు నోటీసులు తీసుకున్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శిరెడ్డి వారి గురువారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కామేష్ యాదవ్, పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉష, పార్లమెంటు యువత అధ్యక్షులు కృష్ణ యాదవ్, మిల్క్ సొసైటీ మాజీ చైర్మన్ మునిరాజా నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఉమేప్రావు, సీనియర్ పార్టీ నాయకులు ధనుంజయ నాయుడు, ఢిల్లీ బాబు, బాలాజీ రెడ్డి, బాధిత మైనర్ బాలిక చంద్రిత తల్లిదండ్రులు తదితరులు 41 నోటీసులు తీసుకున్న వారిలో ఉన్నారు. పార్లమెంటు పార్టీ అధ్యక్షులు నరసింహ యాదవ్ కేసులో ఉన్న నాయకులకి సంఘీభావం తెలిపారు. రాష్ట్ర బీసీ సాధికార కమిటీ సభ్యులు రవి పేట మండల ఉపాధ్యక్షుడు శివాజీ రెడ్డి, పార్టీ నాయకులు వంశీకృష్ణ, రాచేటి సుబ్రహ్మణ్యం, గోపాల్ రెడ్డి ఈశ్వర్ రెడ్డి, హరి నాయుడు, రామ్మూర్తి తదితర నాయకులు స్టేషన్ వద్ద వీరి వెన్నంటే ఉన్నారు.

# రక్తదానం చేసినవారిని ఆజన్మాంతం గుర్తుంచుకోవాలి

### టీడీపీ శాసన మండలి సభ్యులు చిక్కాల రామచంద్రరావు


కాకినాడ, నవంబర్ 30, (చైతన్యరథం): రక్తదానం చేసి నవారిని ఆజన్మాంతం గుర్తు చుకోవాలని టీడీపీ శాసన మండలి సభ్యులు చిక్కాల రామచంద్రరావు తెలిపారు. బుధవారం టీడీపీ శాసన మం డలి సభ్యులు శ్రీ చిక్కాల రామ చంద్రరావులు పేర్కొన్నారు. మాజీ శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం పి.మల్లవరం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, తెలుగుదేశంపార్టీ నాయకుడు లయన్ ధూళిపూడి వెంకటరమణ పుట్టినరోజు సందర్భంగాఈ కార్యక్రమం నిర్వహించారు. మల్లవరం గ్రామంలో ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం శాసన మండలి సభ్యులు శ్రీ చిక్కాల రామచంద్రరావు, మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముమ్మిడివరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శ్రీ దాట్ల సుబ్బరాజు ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీ శ్రీనివాస్ రెడ్డి వేలూరు సూర్యనారాయణ దత్తు, వాడ్రేవు వీరబాబు, ఉంగరాల బూరిబాబు, సత్యనారాయణ, బాబి మిత్రమండలి సభ్యులు చంటి సుబ్రమణ్యం మురళి సత్తికొండ, పాపారావు తెలుగుదేశంపార్టీ గ్రామకమిటీ అధ్యక్షుడు గుత్తుల వెంకటరమణ పాండు రంగ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సుమారు 100మంది యువ కులు రక్త దానం చేసారు, ఈ సందర్భంగా శ్రీ చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ బాబి పుట్టినరోజు సందర్భంగా ఇటువంటి మంచి కార్యక్రమం ప్రతీ సంవత్సరం ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు, రక్తదానం చేసినవారిని కొనియాడారు



# జగన్ సందర్శించిన ప్రాంతాన్ని పసుపు నీళ్లతో శుభ్రం చేసిన టీడీపీ శ్రేణులు

మదనపల్లి, నవంబర్ 30, (చైతన్యరథం): యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు మదనపల్లి ప్రజల్ని నిలువునా మోసం చేసిన ఈ బటన్ మోసపురెడ్డి మదనపల్లి పర్య టన అనంతరం మదనపల్లి పట్టణా న్ని టీడీపీ నాయకులు తెలుగుయు వత నాయకులుతో కలిసి పసుపు నీటితో శుద్ధిచేశారు. జగన్‌రెడ్డి అడు గు పెట్టడంతో మదనపల్లె అపవిత్ర మైందన్నారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి రాజకీయ నాయకుడిగా కాకుం డా మోసగాడిగా మారాడని తెలుగు ధ్వజమెత్తారు. మూడున్న రేళ్ల వైసీపీ పాలనలో అన్యాయాలు, అరాచకాలు, దుర్మార్గాలు తప్ప ప్రజల కు ఒనగూరిందేమీ లేదన్నారు. మూడున్నరేళ్ల నుంచి ముఖ్య మంత్రి జగన్‌రెడ్డి అబద్ధాలతో ప్రజల్ని మోసం చేస్తున్నారన్నారు. జగన్‌రెడ్డి అడుగు పెట్టడంతో మద నపల్లి అపవిత్రమైందని అందుకోసం పసుపు నీళ్లతో శుద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబుతోపాటు అనేక మంది పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.




మీ బాబాయ్ వివేకా హత్యకేసులో
సుప్రీం కోర్టు వ్యాఖ్యలు ఇవి..
సిగ్గుంటే రాజీనామా
చేయి జగన్ రెడ్డి..
ఏపీలో న్యాయం జరగదని వివేకా కుమార్తె
మరియు సతీమణి వ్యక్తం చేసిన
ఆందోళన సరైనదనే భావిస్తున్నాం
అందుకే హైదరాబాద్
సీబీఐ కోర్టుకు కేసును మారుస్తున్నాం